


జాతీయ తెలుగు దినపత్రిక

ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజలకోసం

కరీంనగర్

జగిత్యాల - రాజన్న సిరిసిల్ల -పెద్దపల్లి

బుధవారం 19-11-2025 పేజీలు : 11


## సేకరించిన ధాన్యం తరలింపునకు

# ప్రత్యేక చర్యలు

ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

మిల్లులకు తరలించేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లు చేయాలి

అనుకున్న స్థాయిలో లారీ కాంట్రాక్టర్ వాహనాలు ఏర్పాటు చేయాలి

ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

జిల్లాలో ధాన్యం కొనుగోలు, తరలింపు తదితర అంశాలపై

ప్రభుత్వ విప్, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ అధికారులతో సమీక్ష సమావేశం

8 లో..

రాజన్న సిరిసిల్ల ప్రతినిధి నవంబర్ 18 (ప్రజా జ్యోతి)

రాజన్న సిరిసిల్ల జిల్లాలోని అన్ని కొనుగోలు కేంద్రాల్లో రైతుల నుంచి సేకరించిన ధాన్యం తరలింపులకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు.జిల్లాలో ధాన్యం సేకరణ, సేకరించిన ధాన్యం మిల్లులకు తరలింపు, తదితర అంశాలపై ఆయా శాఖల అధికారులతో జిల్లా సమీకృత కార్యాలయంలో మంగళవారం సమావేశం నిర్వహించగా, ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరై సమీక్షించారు. ఇప్పటివరకు లక్ష మెట్రిక్ టన్నులు సేకరించామని అధికారులు వివరించారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడారు. రైతుల సంక్షేమమే తమ ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. రైతులు ధాన్యం విక్రయించడంలో ఎలాంటి ఇబ్బందులు పడవద్దని సీఎం రేవంత్ రెడ్డి, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఇప్పటికే ఆదేశాలు జారీ చేశారని గుర్తు చేశారు.

## ప్రభుత్వ దవాఖానలో మెరుగైన వైద్య

# సేవలందించాలి

కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్

సీఎస్ఆర్ కింద 1.80 కోట్ల విలువైన పరికరాలు అందజేత

వేములవాడ, నవంబర్ 18, (ప్రజాజ్యోతి):
ప్రభుత్వ దవాఖానలో వైద్యులు రోగులకు మెరుగైన వైద్య సేవలను అందించాలని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ సూచించారు. సీఎస్ఆర్ కింద వేములవాడ ఏరియా ఆసుపత్రికి అందించిన రూ. కోటి 80 లక్షల విలువైన వైద్య పరికరాలను మంగళవారం కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి, ఎమ్మెల్సీ చిన్నమైల్ అంజిరెడ్డి, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ తో కలిసి ప్రారంభించారు.

7 లో..



## తరుగు పేరుతో ధాన్యంపై

# కోతలు మానుకోవాలి

మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్

మొక్కుబడిగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు

దళారులకు ప్రైవేట్ వ్యాపారులకు మేలు చేయడానికె కొనుగోలు చేయడం లేదు

స్థానిక బిఆర్ఎస్ నాయకులతో కొనుగోలు కేంద్రాల్లో రైతులతో మాట్లాడిన మాజీ ఎంపీ వినోద్ కుమార్

గంగాధర నవంబర్ 18 (ప్రజాజ్యోతి)

వరిధాన్యం కొనుగోలు కేంద్రాలలో ధాన్యం పోసి ఇరవై రోజులు గడుస్తున్నా, జాప్యం ఎందుకు జరుగుతుందని కరీంనగర్ మాజీ ఎంపీ వినోద్‌కుమార్ మండిపడ్డారు.

9 లో..



# సత్య సాయి బాబా 100 సంవత్సరాల జయంతి ఉత్సవాలు ప్రారంభం

## .బొప్పాపూర్ సత్య సాయిబాబా మందిరంలో



**ఎల్లారెడ్డిపేట నవంబర్ 18 (ప్రజా జ్యోతి)**
ఎల్లారెడ్డిపేట మండలంలోని రాచర్ల బొప్పాపూర్,గొల్లపల్లి సత్య సాయి సేవా సంస్థ ఆధ్వర్యంలో భగవాన్ శ్రీ సత్యసాయి బాబా శత జయంతిని పురస్కరించుకొని ఉత్సవ కార్యక్రమాలు 18వ తేదీ మంగళవారం రోజున అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. కార్యక్రమాల్లో భాగంగా ఉదయం ఓంకారం,జ్యోతి ధ్యానం,సుప్రభాతం,వేద పఠనం, పతాకావిష్కరణ ,నగర సంకీర్తన,కలశపూజ,అష్టోత్తర శతనామావళి,మహా రుద్రాభిషేకం,గణపతి హోమం, ఇత్యాది కార్యక్రమాలు నిర్వహించారు.అనంతరం అన్నప్రసాద వితరణ గావించి సాయంకాల వేళ గొల్లపల్లి వేణుగోపాల స్వామి గుడి వద్ద నుండి బొప్పాపూర్ గ్రామంలోని సత్యసాయి మందిరం వరకు సత్యసాయి బాబా వారి చిత్రపటాన్ని రథంపై ఊరేగిస్తూ భజన కీర్తనలు ఆలకిస్తు రథయాత్ర చేపట్టారు.ఈ నెల 18వ తేదీ నుండి 23వ తేదీ వరకు ప్రతిరోజు సత్యసాయి మందిరంలో వివిధ కార్యక్రమాలు చేపట్టనున్నట్లు చివరి రోజైన 23వ తేదీన ఆదివారం రోజున స్వామివారి 100వ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించనున్నట్లు సత్యసాయి సేవా సంస్థ వారు తెలిపారు.ఇట్టి కార్యక్రమాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని బాబా వారి కృపకు పాత్రులు కావాలని సత్యసాయి బాబా సేవాసంస్థ నిర్వాహకులు భక్తులను కోరారు.

# రాష్ట్ర స్థాయి టేబుల్ టెన్నిస్ పోటీలకు సెయింట్ జార్జ్ విద్యార్థి ఎంపిక

**కరీంనగర్ టౌన్, నవంబర్ 18( ప్రజాజ్యోతి)**
నగరంలోని భగత్ నగర్కె.హెచ్.ఆర్ స్పోర్ట్స్ అకాడమీలో జిల్లా టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా స్థాయి టేబుల్ టెన్నిస్ ఎంపిక పోటీలు అండర్- 11,13,15,17,19, బాల బాలికలకు నిర్వహించారు.ఈ పోటీలలో సెయింట్ జార్జ్ ఇంటర్నేషనల్ పాఠశాల నుండి కె.అద్వికానాథ్(6వ తరగతి)అండర్ -13 విభాగంలో పాల్గొని అత్యద్భుతమైన ప్రతిభ కనభరించి




ప్రథమస్థానంలో నిలిచి రాష్ట్రస్థాయికి ఎంపిక అయింది.ఈ కార్యక్రమంలో భాగంగా చైర్మన్ డా.పి.ఫాతిమా రెడ్డి మాట్లాడుతూ అద్వికానాథ్ ని, పి.ఈ.టి, తల్లిదండ్రులను అభినందిస్తూ తదుపరి జరగబోయే జాతీయస్థాయి ఎంపిక పోటీలలో కూడా అద్భుతంగా రాణించి జాతీయ స్థాయికి ఎంపికై పాఠశాలకు, జిల్లాకి పేరు తేవాలని ఆకాంక్షించారు.

# విద్యార్థుల తల్లిదండ్రులకు చేయూత అభినందనీయం

**చొప్పదండి, నవంబర్ 18(ప్రజా జ్యోతి):**
తమ పాఠశాల విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులకు కూడా ఉమెన్ డెవలప్మెంట్ వెల్ఫేర్ సొసైటీ(డబ్ల్యు డి డబ్ల్యు ఎస్) చేయూత అందించడం అభినందనీయమని చొప్పదండి జడ్పీహెచ్ఎస్ (బాలురు) ప్రధానోపాధ్యాయులు ఎండి. జలీల్ అన్నారు. పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న జి.అలేఖ్య తల్లి పద్మకు ఆర్థికంగా చేయూత అందించాలన్న ఉద్దేశంతో సంస్థ కార్యదర్శి జమున మంగళవారం ఉచిత కుట్టు మిషన్ అందజేశారు. ఈ సందర్భంగా హెచ్ఎం మాట్లాడుతూ గతంలో డబ్ల్యు డి డబ్ల్యు ఎస్ సంస్థ తమ పాఠశాల విద్యార్థులకు ఉచితంగా షూస్, సైకిల్ లు, స్పోర్ట్స్ డ్రెస్సులు అందజేశారని తెలిపారు. సంస్థ కార్యదర్శి జమున కు ప్రత్యేక




కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# చదువుతోనే సమాజాభివృద్ధి

## చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి - అదనపు కలెక్టర్ దాసరి వేణు

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజా జ్యోతి), నవంబర్ 18:**
విద్యార్థులు చదువులో రాణించి సమాజ అభివృద్ధికి పాటుపడాలని అదనపు కలెక్టర్ దాసరి వేణు అన్నారు మంగళవారం పెద్దపల్లి ప్రభుత్వ కళాశాలలో నాశాముక్త్ భారత్ ఐదు సంవత్సరాల వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొని మాట్లాడారు. 4జి, 5జి, 6జి టెక్నాలజీ పరుగులెత్తుతున్న తరుణంలో దాన్ని అందుపుచ్చుకొని మరింత ముందుకు సాగాలన్నారు. చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని క్రమశిక్షణతో జీవితం అలవర్చుకొని తల్లిదండ్రులకు గురువులకు సమాజానికి పేరు తెచ్చేలా వ్యవహరించాలన్నారు. డ్రగ్స్ మహమ్మారి యువత జీవితాలను చిత్తు చేస్తుందని డ్రగ్స్ నివారణ




కోసం ప్రతి ఒక్కరూ సంఘటితంగా పోరాడాలన్నారు. అనంతరం విద్యార్థులు అందరితో డ్రగ్స్ నివారించాలంటూ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్ వనజ ,ఆర్డీవో గంగయ్య, ఎం ఈఓ సురేందర్ ,సిడిపిఓ కవిత, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ రవీందర్ రెడ్డి,సూపరిండెంట్ రాజయ్య,ఎఫ్ ఆర్ ఓ స్వర్ణ లత, కమ్యూనిటీ ఎడ్యుకేటర్ శ్యామల, మహిళా శిశు సంక్షేమ శాఖ సిబ్బంది,కళాశాల సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# మల్లారెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన బీఆర్ఎస్ నేతలు



**ముస్తాబాద్, నవంబర్ 18 ( ప్రజా జ్యోతి ):**
ముస్తాబాద్ మండలంలోని అవునూర్ గ్రామ శాఖా అధ్యక్షులు పొన్నాల పద్మా రెడ్డి తండ్రి మల్లారెడ్డి రెండు రోజుల క్రితం కన్నుమూయడంతో, మృతుని కుటుంబాన్ని బీఆర్ఎస్ పార్టీ ప్రముఖులు పరామర్శించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి, మృతునికి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో మాజీ రైతు బంధు అధ్యక్షులు కల్వకుంట్ల గోపాల్రావు, సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు భోంపెల్లి సురేందర్రావు, మాజీ సెస్ డైరెక్టర్ కొమ్ము బాలయ్య, పార్టీ నాయకులు మల్లారెడ్డి, కనమెని శ్రీనివాస్, మాజీ %ాపీజ% డైరెక్టర్ పద్మారెడ్డి, బీఆర్ఎస్ చందు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక సాయం అందించి ప్రాణ బిక్ష పెట్టండి

**చొప్పదండి, నవంబర్ 18(ప్రజాజ్యోతి):**



తన భర్తకు యాక్సిడెంట్ అయి కరీంనగర్ లో ఒక ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడని, ఆర్థిక సాయం చేసి ప్రాణ భిక్ష పెట్టాలని చొప్పదండి మండలం గుమ్లాపూర్ కు చెందిన సామల విజయ అనే మహిళ మంగళవారం విజ్ఞప్తి చేశారు. ఈ నెల 12న చొప్పదండిలో కూలి పని చేసుకొని గుమ్లాపూర్ గ్రామానికి తిరిగి వస్తుండగా ద్విచక్ర వాహనం ఢీకొని తలకు బలమైన గాయం అయిందని తెలిపారు. నగునూరు లోని ఒక ప్రైవేట్ హాస్పిటల్ లో బ్రెయిన్ ఆపరేషన్ జరిగిందని, ప్రస్తుతం కరీంనగర్ లోని ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడని పేర్కొన్నారు. తమ ఆర్థిక పరిస్థితి చాలా అధ్వాన్నంగా ఉందని, దాతలు సహాయం చేసి తమ కుటుంబాన్ని కాపాడాలని ఆమె వేడుకున్నారు.

# సాధారణ ప్రసవాలు జరిగేలా గర్భిణీలపై ప్రత్యేక శ్రద్ధ



**చొప్పదండి, నవంబర్ 18(ప్రజాజ్యోతి):**
గర్భిణీలను ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు చేసి సాధారణ ప్రసవాలు జరిగేలా జాగ్రత్తలు తీసుకుంటున్నామని చొప్పదండి మండలం గుమ్లాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ అరుణ మంగళవారం తెలిపారు. దేశాయిపేటకు చెందిన కృష్ణవేణి అనే మహిళకు సాధారణ ప్రసవం జరిపామని, తల్లి,బాబు ఆరోగ్యంగా ఉన్నారని పేర్కొన్నారు. ఆరోగ్య కేంద్రంలో అన్ని రకాల వైద్య సేవలు అందిస్తున్నామని, సాధారణ ప్రసవాలపై దృష్టి సారించి గర్భిణులపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నామని చెప్పారు. వైద్య సేవలను ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో సిహెచ్ఓ రవి నాయక్, డాక్టర్ శ్రీకాంత్, నర్సింగ్ ఆఫీసర్ రమ్యశ్రీ, హెచ్ వి శోభ, ఏఎన్ఎంలు సుజాత, లక్ష్మి పాల్గొన్నారు.

# భారతీయ సంస్కృతి, సనాతన ధర్మమే మన బలం

వాటిని పరిరక్షించాల్సిన బాధ్యత మనందరిపై ఉంది - ఎవరేమనుకున్నా... హిందూ సనాతన ధర్మ పరిరక్షణ కోసం పోరాడుతూనే ఉంటా

కుటుంబ వారసత్వ రాజకీయాలతో దేశానికి ముప్పు - యువకులారా రాజకీయాల్లోకి రండి

రాజకీయ సమీకరణలు మార్చండి - దేశం ఐక్యతను విచ్ఛిన్నం చేసేందుకు పాకిస్తాన్ వంటి దేశాలు కుట్ర చేస్తున్నాయి

సర్దార్ పటేల్ స్ఫూర్తితో ఐక్యంగా ఉంటూ విచ్ఛిన్న శక్తుల ఆట కట్టిద్దాం - కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ హాట్ కామెంట్స్.

సిరిసిల్లలో సర్దార్ 150 యూనిటీ మార్చ్ లో పాల్గొన్న కేంద్ర మంత్రి






**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి నవంబర్ 18 (ప్రజా జ్యోతి )**

వేలాది మంది యువతతో కలిసి బతుకమ్మ ఘాట్ నుండి కొత్త చెరువు వరకు మంగళవారం పాదయాత్ర నిర్వహించారు దేశ ఐక్యతకు పాటుపడదామంటూ యువతితో కలిసి ప్రతిజ్ఞ చేసిన బండి సంజయ్భారతదేశ ఐక్యతను విచ్ఛిన్నం చేసేందుకు పాకిస్తాన్ వంటి ఉగ్రవాద దేశాలు కుట్ర చేస్తున్నాయని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. సర్దార్ పటేల్ స్ఫూర్తితో నరేంద్రమోదీ ప్రభుత్వ ఆధ్వర్యంలో అందరం ఐక్యంగా ఉంటూ విచ్ఛిన్న శక్తుల ఆట కట్టించి దేశాన్ని ఐక్యంగా ఉంటూ అభివృద్ధి చేసుకుందామని పిలుపునిచ్చారు. మన సంస్కృతి, సాంప్రదాయం, సనాతన ధర్మమే భారతదేశానికి బలమని, మన మట్టిలోనే ఆ బలం ఉందని అన్నారు. కుటుంబ రాజకీయ వారసత్వ రాజకీయాలతో దేశానికి ప్రమాదమని పేర్కొన్న కేంద్ర మంత్రి యువత రాజకీయాల్లోకి రావాల్సిన వచ్చి రాజకీయ సమీకరణలను మార్చాల్సిన సమయం ఆసన్నమైందని పిలుపునిచ్చారు. ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయి పటేల్ 150వ జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని దేశవ్యాప్తంగా పాదయాత్రలు కొనసాగుతున్న నేపథ్యంలో ఈరోజు సిరిసిల్ల జిల్లా కేంద్రంలో నెహ్రూ యువ కేంద్రం మేరా భారత్ ఆధ్వర్యంలో 'సర్దార్ఏ150 యూనిటీ మార్చ్ పేరిట కార్యక్రమం నిర్వహించారు. నెహ్రూ యువ కేంద్రం మేరా భారత్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి కేంద్ర మంత్రి బండి సంజయ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఎమ్మెల్సీ అంజిరెడ్డి, జిల్లా ఇంఛార్జీ కలెక్టర్ గరీమా అగర్వాల్, ఎస్పీ మహేశ్, అదనపు కలెక్టర్ నగేశ్, నెహ్రూ యువ కేంద్రం జిల్లా అధికారి రాంబాబు తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ మన కుటుంబంలో విబేధాలుంటే పక్కనున్న వాళ్లు ఆ విబేధాలను తమకు అనుకూలంగా మార్చుకుని లాభం పొందాలనుకుంటారు. అట్లాగే మన దేశం ఐక్యంగా లేకపోతే... పక్కనున్న పాకిస్తాన్, బంగ్లాదేశ్ వంటి ఉగ్రవాద దేశాలు మనలోని విబేధాలను వాడుకుని భారత దేశ ఐక్యతను దెబ్బతీసి విధ్వంసం చేసేందుకు కుట్రలు చేస్తున్నారు. 2047లో భారత్ ను అన్ని విధాలా అభివృద్ధి చెందిన దేశంగా మార్చాలనే లక్ష్యంతో ప్రధానమంత్రి నరేంద్రమోదీ అహర్నిశలు క్రుషి చేస్తున్నారని అన్నారు ఎందుకంటే సంపదలో, శాంతిభద్రతల్లో, శాస్త్ర విజానంలో, కుటంబ సంబంధాల్లో, సంస్కృతి సాంప్రదాయాల్లో పాకిస్తాన్, బంగ్లాదేశ్ కంటే అన్ని విషయాల్లో భారత్ అగ్రభాగాన ఉంది. కాబట్టి ఆ దేశాలు జీర్ణించుకోలేకపోతున్నాయి. మన మధ్య చిచ్చు పెట్టాలని చూస్తున్నాయి. ఆ రెండు దేశాలే కాదు... ప్రపంచ దేశాలతో పోలిస్తే కూడా మన సంస్కృతి, సాంప్రదాయాలు, శాస్త్ర విజానం చాలా గొప్పది. ఇది గుర్తించే అమెరికా, బ్రిటన్ సహా అగ్రదేశాలన్నీ మన యువతకు అపార అవకాశాలు కల్పిస్తోందని చెప్పారుసరిగ్గా ఇప్పుడు అమెరికావంటి పాశ్చాత్య దేశాల రూపంలో, పాకిస్తాన్ వంటి ఉగ్రవాద దేశాల రూపంలో మన భారతీయ సనాతన ధర్మానికి, కుటుంబ వ్యవస్థకు పెను ప్రమాదం ఎదురు కాబోతోంది. ఎందుకంటే ... ప్రియతమ ప్రధాని నరేంద్రమోదీ ఆధ్వర్యంలో భారతదేశం అన్ని రంగాల్లో దూసుకుపోతోంది. అగ్రదేశాల అధినేతలే మన ప్రధానికి సాష్టాంగ ప్రణామాలు చేసే పరిస్థితికి వచ్చాయి. మన ఎదుగుదలను ఓర్వలేక కొన్ని పాశ్యాత్య దేశాలు మనపై లేనిపోని ఆంక్షలు విధిస్తున్నాయి. ఇగ పక్కనున్న పాకిస్తాన్ ఉగ్రవాదులు నిరంతరం మన దేశాన్ని సర్వనాశనం చేసేందుకు రకరకాల కుట్రలు చేస్తున్నారు. ఇది అర్దం చేసుకోవాలంటే ఈ దేశం కోసం, ఈ దేశ ప్రజల కోసం సర్దార్ పటేల్ చేసిన త్యాగాలను, కనబర్చిన ధైర్య, సాహసాలను స్మరించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. తెలిసో తెలియక కొందరు అమాయక యువత పాకిస్తాన్ వంటి ఉగ్రవాద మూకల వలలో పడి వాళ్ల జీవితాలను, వాళ్ల కుటుంబాల భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారు. ఇంకొందరు కార్పొరేట్ కల్చర్ పేరుతో డ్రగ్స్, పబ్ కల్చర్ కు అలవాటు తమ భవిష్యత్తును సర్వనాశనం చేసుకుంటున్నారు. ఇదంతా ఎందుకు చెబుతున్నానంటే భారత్‌లో డ్రగ్స్, మద్యం, గంజాయి వంటి వ్యసనాల వల్ల దాదాపు 5 కోట్ల 70 లక్షల మంది తీవ్రంగా నష్టపోతున్నారు. ఉగ్రవాదం ఉచ్చులో పడి ఏటా వందల మంది బలైపోతున్నారు. మన వ్యసనాలను, మన ఆశలను ఆసరాగా చేసుకుని తొలుత మనల్ని, ఆ తరువాత మన కుటుంబాన్ని, ఆ తరువాత మన దేశాన్ని విచ్ఛిన్నం చేసేందుకు విదేశీ శక్తులు పొంచి ఉన్నాయి. ఎందుకంటే గత దశాబ్దంలో ఏ దేశం కూడా సాధించినంత ఆర్ధిక ప్రగతి.... మన ప్రియతమ ప్రధానమంత్రి నరేంద్రమోదీ గారి నాయకత్వంలో భారతదేశం సాధించింది. ఆర్ధిక ప్రగతిలో 4వ స్థానానికి చేరుకున్నాం. స్వావలంబన(స్వయం సమ్రుద్ధి)లో ఊహించనంతంగా ముందుకు పోతున్నాం. విదేశీ ఉత్పత్తులపై ఆధారపడటం మానేసి...స్వదేశీ ఉత్పత్తులను ఎగుమతి చేయడంలో ముందున్నాం అని తెలియచేసారుపాకిస్తాన్ వంటి ఉగ్రవాద దేశాలు.మాన ఉత్పత్తులను దిగుమతి చేసుకునే పనిలేకుండా సొంతంగా ఉత్పత్తులను తయారు చేసుకోవడమే కాకుండా ఇతర దేశాలకు సైతం వాటిని ఎగుమతి చేస్తూ ఆర్ధిక ప్రగతిలో దూసుకుపోతుండటాన్ని కొన్ని దేశాలు జీర్ణించుకోలేకపోతున్నాయి. మనపై రకరకాల ట్యాక్స్ లు విధిస్తూ ఇబ్బంది పెట్టాలని చూస్తున్నాయి. వాటిని పట్టించుకోవాల్సిన అవసరమే లేదు. కొంత మంది నన్ను ప్రతిరోజు మీడియాలో, సోషల్ మీడియాలో హేళన చేస్తుంటారు. ఈ బండి సంజయ్ కు ఏ పనిలేదు. పొద్దున లేస్తే హిందూ ధర్మం గురించి మాట్లాడతడు. హిందు, ముస్లిం మధ్య చిచ్చు పెట్టాలని చూస్తడని అంటరు.నేను అవేమీ పట్టించుకోను. మన దేశ సంస్కృతి, సాంప్రదాయాలు, సనాతన ధర్మమే మన బలం. ఈ దేశ మట్టిలోనే ఆ బలం ఉంది. వాటివల్లే మన దేశం సంఘటితంగా ముందుకు పోతోంది. మతం పేరు చెప్పి అవయవాలు చూసి పాకిస్తాన్ ఉగ్రవాదులు హిందువులను హతమార్చితే అట్లాంటి వాళ్లను ఆపరేషన్ సింధూర్ పేరుతో ఏరిపారేశాం. దానిని కూడా తప్పుపట్టేలా మాట్లాడటం సరికాదు. ఈ దేశానికి యువతే బలం. యువతతోనే దేశ ఐక్యత సాధ్యం. కాబట్టి యువత తప్పనిసరిగా రాజకీయాల్లోకి రావాలి. లేనిపక్షంలో కుటుంబ వారసత్వ రాజకీయాలే కొనసాగుతాయి. యువత రాజకీయాల్లోకి వచ్చి రాజకీయ సమీకరణలను మార్చడం ద్వారానే దేశాన్ని అద్భుతంగా తీర్చిదిద్దుతూ ఐక్యంగా ఉంచగలం. భారతీయ యువత, విద్యార్థులు ఐకమత్యంగా ఉంటూ మన ధర్మాన్ని, సంస్కృతిని కాపాడుకుంటే 2047 నాటికి 'వికసిత్ భారత్" కావాలని కలలు కంటున్న ప్రియతమ ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఆశయాలు 2035 నాటికే నెరవేరే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి... అందుకే మన భారతీయ సనాతన ధర్మాన్ని, మన దేశ ఐక్యతను కాపాడాల్సిన బాధ్యత నేటి యువతపైనే ఉంది. దురద్రుష్టం ఏమిటంటే. ఈనాటి యువత డ్రగ్స్, పబ్, మద్యం, కార్పొరేట్ కల్చర్ వలలో పడి భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారు. హైదరాబాద్ పాతబస్తీలో ఓ స్కూల్ ను టార్గెట్ చేసుకుని మైనర్ అమ్మాయిలను డ్రగ్స్ కు అలవాటు చేసి వారి జీవితాలనే నాశనం చేస్తున్నారని అన్నారు. తెలిసో తెలియక యువత వారి వలలో పడుతున్నారని చెప్పారు. ఈ పరిస్థితి మారాలంటే యువత రాజకీయాల్లోకి రావాలి. డ్రగ్స్ పై మనమంతా యుద్ధం ప్రకటిద్దాం. డ్రగ్స్ ను ఉక్కుపాదంతో అణిచివేసేందుకు మోదీ ప్రభుత్వం కంకణ బద్దులై ఉంది. మీరు చేయి అందిస్తే ఆ ఉద్యమంలో మీరు భాగస్వాములైతే డ్రగ్స్ రహిత భారత దేశం (డ్రగ్స్ ముక్త్ భారత్) ఎంతో దూరంలో లేద నేటి యువతకు ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయి పటేల్ ఆదర్శం. ఆయనను స్ఫూర్తిగా తీసుకోవాలి. పటేల్ స్వార్ధంగా ఆలోచించి ఉంటే 560 సంస్థానాలు భారత్ లో విలీనమయ్యే అవకాశమే ఉండేది కాదు. పటేల్ లేకుంటే తెలంగాణ పాకిస్తాన్ లో భాగమయ్యేది. లేదా శ్రీలంక మాదిరిగా స్వతంత్ర్య దేశమయ్యేది. మీరే చూశారు... శ్రీలంక, పాకిస్తాన్ వంటి దేశాలు ఏ విధంగా బిచ్చమెత్తుకుంటున్నాయో, ఏ విధంగా ఉగ్రవాదానికి, అరాచకాలకు బలైపోతున్నాయో. ఈరోజు మనం ఇంత ప్రశాంతంగా, ఆర్ధికంగా, సామాజికంగా అగ్రభాగాన దూసుకెళుతున్నామంటే అది సర్దార్ పటేల్ చొరవే. భారత దేశ ఐక్యత కోసం తన జీవిత సర్వస్వాన్ని ధారపోసిన మహనీయుడు సర్దార్ వల్లభాయిపటేల్ అని చాటి చెప్పాడుదేశంలోని 560 సంస్థానాలను ఒకే జెండా కిందకు తీసుకొచ్చి భారతదేశాన్ని ఏకం చేసిన ధైర్యశాలి. తెలంగాణకు స్వాతంత్ర్యం రాకుండా స్వతంత్ర్య రాజ్యంగా ఉంటే భారతమాత కడుపులో కేన్సర్ ఉన్నట్లేనని ప్రకటించి 'ఆపరేషన్ పోలో' (పోలీస్ యాక్షన్) పేరుతో నిజాం కుట్రలను భగ్నం చేసి తెలంగాణకు విముక్తి కల్పించిన సర్దార్ పటేల్ మనందరికీ ఆరాధ్యుడు. దేశంలో ఆధునిక సివిల్ సర్వీసెస్ (%ఝూూ, ఖూూ%) వ్యవస్థను స్థాపించడంలో పటేల్ కీలక పాత్ర పోషించారు. దేశం కోసం ఎన్ని ఇబ్బందులు ఎదురైనా, విమర్శలు వచ్చినా వెనకడుగు వేయకుండా కఠిన నిర్ణయం తీసుకునే గుండె ధైర్యం పటేల్ సొంతం. దేశం ఫస్ట్. ఆ తరువాతే వ్యక్తిగతం అనేది ఆయన తత్వం. నేటి యువతకు పటేల్ స్ఫూర్తిదాయకం అని చెప్పాడు ఆయనలోని ఆలోచనలు, ఆశయాలను, క్రమశిక్షణ, దేశభక్తిని ఈనాటి యువత అలవర్చుకోవాల్సిన అవసరం ఉందన్నారు అలాంటి మహనీయుడిని 150 జయంతి సందర్భంగా ప్రతి ఒక్కరూ స్మరించుకునేలా, ఆయన సిద్దాంతాలను కొనసాగించాలనే మహత్తర ఆశయంతో ప్రియతమ ప్రధాని నరేంద్రమోదీ గారి ఆధ్వర్యంలోని కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో అక్టోబర్ 31 నుండి నవంబర్ 25 వరకు "సర్దార్ఏ150 ఐక్యతా మార్చ్" పేరిట అనేక కార్యక్రమాలను నిర్వహిస్తోంది. ప్రతి జిల్లాలో విద్యార్థులను, యువతతో కలిసి ఎంపీలు, కేంద్ర మంత్రులు పాదయాత్రలు చేస్తున్నారన్నారు. అందులో భాగంగా మంగళవారం రాజన్న సిరిసిల్ల జిల్లాలో "సర్దార్ఏ150 ఐక్యతా మార్చ్" పేరిట జరిగే పాదయాత్రలో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు సర్దార్ పటేల్ కార్యక్రమాలకు విస్త్రత ప్రచారం కల్పించి యువతలో ఐక్యతా స్ఫూర్తిని నింపాలని మీడియాను, సోషల్ మీడియా వారియర్స్ ను కోరారు



# నగర అభివృద్ధి పనులు యుద్ధ ప్రాతిపదికను పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష -నిర్దేశిత లక్ష్యం మేరకు 100 శాతం ఆస్తి పన్ను వసూలు చేయాలి**

**రామగుండం కార్పొరేషన్ పని తీరు పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్**



**రామగుండం/పెద్దపల్లి జిల్లా ప్రతినిధి , (ప్రజా జ్యోతి) నవంబర్ 18:-**
నగరంలో చేపట్టిన అభివృద్ధి పనులను యుద్ధ ప్రాతిపదికను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. మంగళవారం రామగుండం మున్సిపల్ కార్యాలయంలో కార్పొరేషన్ పని తీరు పై జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష , అదనపు కలెక్టర్ అరుణ శ్రీ (లోకల్ బాడీస్) తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,నగరంలో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. టీ.యూ.ఐ.డి.ఎఫ్ క్రింద ప్రభుత్వం విడుదల చేసిన నిధులను సద్వినియోగం చేసుకుంటూ అభివృద్ధి పనులు సకాలంలో పూర్తయ్యేలా చూడాలని, క్షేత్రస్థాయిలో పనులు నాణ్యతను ఇంజనీరింగ్ అధికారులు ఎప్పటికప్పుడు పరిశీలించాలని కలెక్టర్ ఆదేశించారు.నగర కార్పొరేషన్ పరిధిలో ఆదాయ మార్గాలు పెంచుకునేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. నిర్దిష్ట లక్ష్యం ప్రకారం 100 శాతం ఆస్తి పన్ను వసూలు చేయాలని, వ్యాపారస్తులు ట్రేడ్ లైసెన్స్ సకాలంలో రెన్యువల్ అయ్యేలా చూడాలని కలెక్టర్ తెలిపారు.నగరంలో పారిశుధ్య నిర్వహణ పటిష్టంగా చేపట్టాలని అన్నారు. రోడ్ల పై చెత్త ఉండకుండా ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవాలని, రోడ్డుపై ఒక ప్లాస్టిక్ కవర్ కూడా ఉండటానికి వీలు లేదని, చెత్త సేకరణ సరైన షెడ్యూల్ ప్రకారం జరగాలని అన్నారు. ఈ సమావేశంలో ఈఈ మున్సిపల్ రామన్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మాదక ద్రవ్యాల నిర్మూలనపై అవగాహన ర్యాలీ

**సుల్తానాబాద్ నవంబర్ 18 (ప్రజా జ్యోతి)**
మాదక ద్రవ్యాల దుష్ప్రభావాలపై ప్రజల్లో చైతన్యం పెంచేందుకు సుల్తానాబాద్ పట్టణంలో మంగళవారం ఘనంగా అవగాహన ర్యాలీ చేపట్టారు. ర్యాలీలో మున్సిపల్ అధికారులు ఎంఈఓ ఉపాధ్యాయులు , ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, మహిళా సంఘాల , సిఏలు, మహిళలు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని పట్టప్రకాడలతో నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు డ్రగ్స్ కు నో చెప్పండి, మత్తు రహిత భారత్ మన బాధ్యత వంటి నినాదాలతో యువతలో విస్తరిస్తున్న మాదక ద్రవ్యాల వినియోగాన్ని అరికట్టాల్సిన అవసరాన్ని ప్రజలకు అవగాహన చేసుకున్నారు. బ్యానర్లతో ప్రజల్లో మత్తు పదార్థాల ప్రమాదాలపై సందేశాన్ని వ్యాప్తి చేశారు.ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్ మాట్లాడుతూ,డ్రగ్స్ సమాజాన్ని చెడగొడుతున్న మౌన శత్రువు. ప్రతి కుటుంబం, ప్రతి వ్యక్తి అప్రమత్తంగా ఉండాలి అని సూచించారు.ఎంఈఓ రాజయ్య



మాట్లాడుతూ,భవిష్యత్తు నిర్మాణకర్తలైన విద్యార్థులు డ్రగ్స్ ప్రమాదాలపై అవగాహన కలిగి ఉండాలి. వారి ద్వారా సమాజంలో చైతన్యం వ్యాపిస్తుంది అని తెలియజేశారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ అలీముద్దీన్ ఏఈ రాజ్ కుమార్ ప్రధానోపాధ్యాయులు రత్నాకర్ రెడ్డి విద్యార్థులు మహిళలు ఏఎన్ఎంలు ఆశ వర్కర్లు మహిళా సంఘం సిఏలు మున్సిపల్ సిబ్బంది పలువురు పాల్గొన్నారు

# బాల్య వివాహాల నిర్మూలన అందరి బాధ్యత

## జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



**కరీంనగర్ బ్యూరో, నవంబర్ 18 (ప్రజాజ్యోతి)**
బాల్య వివాహాలు జరగకుండా చూడాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.బాల్య వివాహం గురించిన సమాచారం అందించి వివాహం జరగకుండా చూసిన జమ్మికుంట మండలం పాపక్కపల్లి పంచాయతీ కార్యదర్శి నరేందర్ రెడ్డిని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సన్మానించారు.అదేవిధంగా కరీంనగర్ రూరల్ మండలం దుర్శేడు గ్రామంలో బాల్య వివాహం గురించి తెలిసి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ నిర్వహించినప్పటికీ మరల వివాహం చేసేందుకు ప్రయత్నించడంతో ఐసిడిఎస్ సూపర్వైజర్ నిర్మల అధికారులకు ఫిర్యాదు చేశారు. బాల్య వివాహం నిర్వహిస్తే చట్ట ప్రకారం చర్యలు ఉంటాయని కోర్టు నుండి ఉత్తర్వులు జారీ అయ్యేలా చూశారు. వీరిద్దరిని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మంగళవారం కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బాల్య వివాహాలు జరగకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వ సిబ్బంది, అధికారులపై ఉందని అన్నారు. కౌన్సిలింగ్ ఇచ్చినప్పటికీ బాల్య వివాహాలు చేసేందుకు ప్రయత్నిస్తే సిడిపిఓ, సూపర్వైజర్, తహసిల్దార్, పంచాయతీ కార్యదర్శులు సంయుక్తంగా కేసు నమోదుకు ఫిర్యాదు చేయాలని అన్నారు. బాల్య వివాహాలకు సంబంధించిన సమాచారం ఎవరైనా 1098 హెల్ప్ లైన్ కు తెలియజేయాలని ఈ సందర్భంగా సూచించారు.

# సుల్తానాబాద్ బీసీ జేఏసీ కన్వీనర్‌గా బొంకూరి ఐలయ్య యాదవ్

**సుల్తానాబాద్ నవంబర్ 18 (ప్రజా జ్యోతి)**



బీసీ వర్గాల సాధికారత, సంఘటిత బలం పెంపుపై దృష్టి సారిస్తూ పెద్దపెల్లి జిల్లా బీసీ జేఏసీ చైర్మన్ దాసరి ఉష మంగళవారం ఉత్తర్వులు జారీ చేసి సుల్తానాబాద్ మండల బీసీ జేఏసీ కన్వీనర్‌గా బొంకూరి ఐలయ్య యాదవ్‌ను నియమించారు. ఈ సందర్భంగా బొంకూరి ఐలయ్య మాట్లాడుతూమండలంలోని బీసీ సమాజ సమస్యలను గుర్తించి, పరిష్కార దిశగా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటా అన్నారు. అర్హులైన ప్రతి బీసీ కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు చేరేటట్లు జేఏసీ వేదికగా పర్యవేక్షిస్తానని పేర్కొన్నారు. గ్రామాల వారీగా బీసీ కుటుంబాల సమస్యలను సేకరించి, సంబంధిత విభాగాధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు.బీసీ యువతకు ఉపాధి అవకాశాల కల్పన, విద్యా రంగంలో మార్గదర్శకత, సామాజిక న్యాయం సాధన ఇవే నా ప్రధాన అజెండా అని స్పష్టం చేశారు.తన నియామకానికి సహరించిన చైర్మన్ దాసరి ఉషకు కృతజ్ఞతలు తెలుపుతూ మండల బీసీ జేఏసీ కార్యకలాపాలను మరింత బలోపేతం చేస్తూ, సంఘఐక్యతతో ముందుకు తీసుకెళ్లే సంకల్పాన్ని వ్యక్తం చేశారు.

# రుక్మాపూర్ జడ్పీహెచ్ఎస్ లో" స్నేహిత"

**చొప్పదండి, నవంబర్ 18(ప్రజా జ్యోతి):**



చొప్పదండి మండలంలోని జెడ్ పి హెచ్ ఎస్ ,రుక్మాపూర్ పాఠశాలలో" స్నేహిత" అవగాహన కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. మహిళా సాధికారత, బాలికల భద్రత ,విద్య ,పరిశుభ్రత పై కార్యక్రమంలో అవగాహన కల్పించారు. పాఠశాలలో చదివే విద్యార్థులు, విద్యార్థినులు సైబర్ నేరాల బారిన పడకుండా వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తూ, గంజాయి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని మండల విద్యాధికారి పి.మోహన్ అన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు తుమ్మనపల్లి విద్యాసాగర్ రావు మాట్లాడుతూ గుడ్ టచ్ ,బ్యాడ్ టచ్ గురించి తెలియజేశారు. స్నేహిత ఇన్చార్జి గట్టు శ్రీవాణి, ఉపాధ్యాయులు పసుపు నూరి శ్రీధర్, సముద్రాల అంజయ్య, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ లక్కాసు రాధా, పీహెచ్సీ మెడికల్ ఆఫీసర్ అరుణ , ఐ సి డి ఎస్ సూపర్వైజర్ సంతోషిని, పంచాయతీ కార్యదర్శి ఎం విజయ, ఏ. ఈ .ఓ. ఎం. కవిత, చైల్డ్ ప్రొటెక్షన్ అధికారి జె.తిరుపతి, ఉపాధ్యాయులు మాధవరపు శారద, సంగారభట్ల సురేందర్, సుంకే ఉమాదేవి, బండపల్లి మల్లికార్జున్, సి ఆర్ పి లు సురేందర్, ఉదయ్ ,అంగన్వాడి టీచర్ లావణ్య,వి.వో మంగ, కవిత, కనుకయ్య విద్యార్థినీ ,విద్యార్థులు పాల్గొన్నారు.

# నషా ముక్త్ భారత్ అభియాన్ ర్యాలీ



**చొప్పదండి, నవంబర్ 18(ప్రజా జ్యోతి):**
నషా ముక్త్ అభియాన్ కార్యక్రమం 5 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా చొప్పదండి మున్సిపల్ కమిషనర్ నాగరాజు, ఎస్సై నరేష్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం పలు కార్యక్రమాలు నిర్వహించారు. స్థానిక బాలికల ప్రభుత్వ ఉన్నత పాఠశాల నుండి గాంధీ విగ్రహం వద్దకు ర్యాలీ నిర్వహించారు. విద్యార్థినీ ,విద్యార్థులు, అధికారులు, పట్టణ ప్రజలు మానవహారంగా ఏర్పడి డ్రగ్స్ నివారణ పై ప్రతిజ్ఞ చేశారు. అనంతరం మున్సిపల్ కార్యాలయంలో మెప్మా పీడీ స్వరూప రాణి ,ఆర్పీలు, ఓబి, సంఘ సభ్యులతో సమావేశం నిర్వహించి 200 మంది మహిళా సంఘ సభ్యులచే డ్రగ్స్ నివారణ పై మాస్ ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో మేనేజర్ ప్రశాంత్ కుమార్, ఇన్చార్జి సానిటరీ ఇన్స్పెక్టర్ అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికలు త్వరగా నిర్వహించేలా చూడాలి

**బీజేపీ నాయకులు ,మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు**



కరీంనగర్ టౌన్, నవంబర్ 18 (ప్రజాజ్యోతి) రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికలు త్వరగా నిర్వహించేలా చూడాలని బీజేపీ నాయకులు కరీంనగర్ నగరపాలక సంస్థ మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు కేంద్ర గృహనిర్మాణ, పట్టణ వ్యవహారాల శాఖ మంత్రి మనోహార్ లాల్ ఖట్టర్ ను కోరారు. మంగళవారం హైదరాబాద్ పర్యటనకు వచ్చిన కేంద్ర మంత్రి మనోహార్ లాల్ ఖట్టర్ ను బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్ రావు ఆధ్వర్యంలో కాశాయబృందం మర్యాద పూర్వకంగా కలసి... శుభాకాంక్షలు తెలిపారు. ఇందులో భాగంగా కరీంనగర్ బీజేపీ నాయకులు మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు కేంద్ర మంత్రి మనోహార్ లాల్ ఖట్టర్ ను కలిసి పలు అంశాలతో కూడిన వినతి పత్రం అందజేశారు. కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ సూచనల మేరకు.కరీంనగర్ నగరపాలక సంస్థ సమస్యలతో పాటు కుంటుపడ్డ నగర అభివృద్ధి, 15 ఫైనాన్స్ నిధులు, దంపుయార్డు ప్రక్షాలనకు నిధుల విడుదల, మున్సిపల్ ఎన్నికల నిర్వహణ తదితర అంశాలపై వివరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ అధ్యక్షులు రాంచందర్ రావు తో పాటు పలువురు బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

## పదవి విరమణ సందర్భంగా ఉపాధ్యాయునికి సన్మానం



చొప్పదండి, నవంబర్ 18(ప్రజాజ్యోతి): చొప్పదండి మండలం భూపాలపట్నం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు ఎండి. మొహియుద్దీన్ పదవీ విరమణ కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు వక్తలు మాట్లాడుతూ మొహియుద్దీన్ సౌమ్యుడు, మితభాషి, విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి తోడ్పడేవారని కొనియాడారు. అనంతరం ఆయనను ఘనంగా సన్మానించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు కృష్ణమూర్తి, ఏపీసీ చైర్మన్ మునిగాల వరలక్ష్మి, సిఆర్ పి ఎన్.అశోక్, చాకుంట జడ్పిహెచ్ఎస్ ప్రధానోపా ధ్యాయులు తిరుమల్, టిఆర్టిఎఫ్ జిల్లా మెంబర్షిప్ కన్వీనర్ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగులకు క్వార్టర్ల కేటాయింపు కౌన్సిలింగ్ నిర్వహణ



**రామగిరి, నవంబర్ 18 (ప్రజాజ్యోతి) :** రామగుండం%-%3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు ఆదేశాల మేరకు మంగళవారం సెంటినరీ కాలనీలోని సెక్యూరిటీ కార్యాలయ ప్రాంగణంలో క్వార్టర్ల కేటాయింపు కౌన్సిలింగ్ నిర్వహించారు. రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాల్లో పనిచేస్తున్న ఉద్యోగులకు ఈ కౌన్సిలింగ్ ను ఏర్పాటు చేశారు. మొత్తం 170 ఖాళీ క్వార్టర్లకు మెడికల్, ఫ్రెష్ అలాట్మెంట్, చేంజ్ ఆఫ్ క్వార్టర్స్ కొరకు 94 మంది దరఖాస్తులు సమర్పించగా, వారిలో 37 మంది హాజరయ్యారు. వీరిలో 21 మంది తమకు నచ్చిన క్వార్టర్లను ఎంపిక చేసుకున్నారు. ఎంపికైన వారికి త్వరలోనే కేటాయింపు పత్రాలు అందజేస్తామని ఇంచార్జ్ ఎస్టేటుజియం బి.వి.సత్యనారాయణ తెలిపారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు యం.రామచంద్ర రెడ్డి, కోట రవీందర్ రెడ్డి, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, మెడికల్ సూపరిండెంట్ డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, డివై.పియం వి.సునీల్ ప్రసాద్, సివిల్ అధికారి దుర్గం శ్రీనివాస్, క్వార్టర్ల విభాగ సిబ్బంది మహేందర్, దాసు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థినుల సమగ్ర అభివృద్ధికి పటిష్ట చర్యలు

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష -10వ తరగతి పరీక్షలు మెరుగైన ఫలితాలు సాధనకు కృషి**

**- అంతర్గాం మండలంలో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్**

**అంతర్గాం/పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), నవంబర్ 18:-** కేజీబీవీ లో చదివే విద్యార్థినుల సమగ్ర అభివృద్ధికి పటిష్ట చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అంతర్గాం మండలం ఎల్లంపల్లి లోని కేజీబీవీ పాఠశాలను , అంతర్గాం లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ను ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, పాఠశాలల్లో సిలబస్ సకాలంలో పూర్తిచేయాలని కలెక్టర్ ఉపాధ్యాయులకు సూచించారు. 10వ తరగతి పరీక్షల్లో మెరుగైన ఫలితాల సాధనకు ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. కేజీబీవీ లో చదివే విద్యార్థులకు స్టడీ అవర్స్ నిర్వహించాలని అన్నారు. ఖాన్ అకాడమీ, ఫిజిక్స్ వాలా కోర్సులు విద్యార్థినులకు ఉపయోగపడే విధంగా చూడాలని అన్నారు. చలి తీవ్రత పెరిగిన నేపథ్యంలో వాటర్ హీటర్స్ అందుబాటులో పెట్టుకోవాలని, ఏదైనా అవసరం ఉంటే వెంటనే ప్రతిపాదనలు అందించాలని కలెక్టర్ తెలిపారు.అనంతరం జిల్లా కలెక్టర్ విద్యార్థుల తో కలిసి భోజనం చేశారు. అనంతరం



అంతర్గాం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆకస్మికంగా పరిశీలించి ఔట్ పేషెంట్ సంఖ్య వివరాలు, ఆస్పత్రిలో రోగులకు అందుతున్న వివిధ వైద్య సేవలు, అందుబాటులో ఉన్న మందుల స్టాక్ వాటి వివరాలను తెలుసుకున్న కలెక్టర్ మెరుగైన వైద్య సేవలను అందించేందుకు కృషి చేయాలని అన్నారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట ఎస్.ఓ. కల్పన, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు, వైద్య అధికారి ఉదయ్ కిరణ్ ,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రణాళికాబద్ధంగా సమ్మక్క - సారలమ్మ జాతర ఏర్పాట్లు

**జ్లా క్దైక్టుర్ కోజీ్వా హహూతి**

**గోదాజురిఖని, గోలాడ్డోని ణజ్ముక్క ఖాూలజ్ము జాతూ ఘ్యూాట్లాు పరిూలించిు జ్లా క్దైక్టుర్**



**రామగుండం,అంతర్గాం, (ప్రజా జ్యోతి) నవంబర్ -18:** 2026 సంవత్సరం జనవరిలో నిర్వహించే సమ్మక్క- సారలమ్మ జాతరలో పాల్గొనే భక్తులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా ప్రణాళిక బద్ధంగా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష గోదావరిఖని, అంతర్గాం మండలం లోని గోలివాడ లో సమ్మక్క - సారలమ్మ జాతర నిర్వహణ ఏర్పాట్లను పరిశీలించారు.జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, గోదావరిఖని, అంతర్గాం గోలివాడ ప్రాంతంలో ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి శ్రీ సమక్క %-% సారలమ్మల జాతరను నిర్వహిస్తున్నామని , 2026 సంవత్సరంలో జనవరి లో నిర్వహించే జాతరలో లక్షల సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవార్లను దర్శించుకుంటారని, ఈ జాతరను విజయ వంతంగా నిర్వహించడానికి అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసి సన్నద్ధం కావాలని అన్నారు. గోదావరిఖని వద్ద సింగరేణి ఆధ్వర్యంలో పనులు వేగవంతంగా పూర్తి చేయాలని అన్నారు. మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో చేపట్టాల్సిన పనులకు సంబంధించి టెండర్ల ప్రక్రియ త్వరగా పూర్తిచేసే పనులు ప్రారంభించాలని, డిసెంబర్ చివరి నాటికి జాతర ఏర్పాట్ల పనులు పూర్తయ్యేలా చూడాలని కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. గోలివాడ లోని సమ్మక్క సారలమ్మ జాతర విజయవంతంగా నిర్వహించేందుకు సమ్మక్క సారలమ్మ గద్దెల వద్ద ఏర్పాట్లు, జాతరకు వచ్చే భక్తులకు పార్కింగ్ సౌకర్యం, క్యూలైన్లు, అవసరమైన టాయిలెట్లు ఏర్పాటు, షాప్ ల ఏర్పాట్లు మొదలగు ప్రతిపాదనలు సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు. జాతర నిర్వహణ సమయంలో పారిశుధ్య నిర్వహణకు అధిక ప్రాధాన్యత కల్పించాలని, అవసరమైన మేర కార్మికులను ఏర్పాటు చేయాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి రోజు చెత్తను శుభ్రపర్చుట, విద్యుత్ దీపాలంకరణ సాయంత్రం నుండి ఉదయం వరకు నిరంతరాయంగా సాగేటట్లుగా చూడాలని, విద్యుత్ అంతరాయం కల్గకుండా జనరేటర్లు అందుబాటులో ఉంచుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.సమక్క-సారలమ్మల జాతర నిర్వహణకు సంబంధించి పోలీస్, నీటిపారుదల,రెవెన్యూ దేవాదాయ, పంచాయతీ రాజ్, అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని, భక్తులకు ఇబ్బందులు కలగకుండా విజయవంతంగా జాతర నిర్వహించేందుకు సహకరించాలని కలెక్టర్ కోరారు. ఈ పర్యటనలో కలెక్టర్ వెంట అసిస్టెంట్ కమిషనర్ ఎండోమెంట్ సుప్రియ, జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య, ఎంపిడిఓ , ఎంపిఓ, సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ వసతి గృహాల విద్యార్థుల వస్తువులు, పరికరాలకు టెండర్లు

**ఖరారు చేసిన ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి నవంబర్ - 18( ప్రజా జ్యోతి)** రాజన్న సిరిసిల్ల జిల్లాలోని ఎస్సీ వసతి గృహాల్లో ఉన్న విద్యార్థులకు అందించేందుకు వస్తువులు, పరికరాల కోసం టెండర్లు పిలువగా, జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ సమక్షంలో మంగళవారం ఓపెన్ చేశారు. విద్యార్థులకు అందించేందుకు జామెట్రీ బాక్స్, స్కేల్, వరల్డ్ మ్యాప్, వాటర్ బాటిల్, ఆల్ ఇన్ వన్ బుక్స్, స్టడీ చైర్, దుప్పట్లు, మెత్తలు, సీసీ కెమెరాలు, రగ్గులు, మొదలైన వస్తువుల కోసం టెండర్లు ఆహ్వానించి, అట్టి దరఖాస్తులను పరిశీలించారు. ఈ



సందర్భంగా ఆయా వస్తువుల నాణ్యతను పరిశీలించి, వాటి ధరను ఫైనల్ చేశారు. వారంలోగా ఆయా వస్తువులు అందించాలని, వాటి నాణ్యతను పరిశీలించి తీసుకోవాలని ఆదేశించారు. సమావేశంలో జిల్లా ఎస్సీ అభివృద్ధి శాఖ అధికారి, జిల్లా పశు వైద్యాధికారి రవీందర్ రెడ్డి, నాణ్యత కమిటీ సభ్యులు హనుమంతు, స్వప్న, ఏ ఎస్ డబ్ల్యూఓ విజయలక్ష్మి, హెచ్డబ్ల్యూఓలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మల్రిపల్లిలోని మార్కెట్ కమిటీ స్థలం, షటర్ల టెండర్ల ప్రక్రియపై చర్చ

## మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు అధ్యక్షతన ప్రత్యేక సమావేశం



**వేములవాడ రూరల్ నవంబర్ 18, (ప్రజాజ్యోతి )**

వ్యవసాయ మార్కెట్ కమిటీ అభివృద్ధి, విస్తరణ లక్ష్యంగా మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు అధ్యక్షతన మంగళవారం నాడు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రెండు కీలక అంశాలపై చర్చించి, అభివృద్ధి దిశగా తీర్మానాలు చేశారు. ?వేములవాడ వ్యవసాయ మార్కెట్ కమిటీకి సంబంధించిన నూతన కార్యాలయాన్ని త్వరగా పూర్తి చేసి వినియోగంలోకి తీసుకురావాలనే లక్ష్యాన్ని చైర్మన్ రొండి రాజు డైరెక్టర్ల ముందు తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. గ్రామీణ మండలంలోని మల్రిపల్లిలో 12 ఎకరాల విస్తీర్ణంలో మార్కెట్ కమిటీకి స్థలాన్ని కేటాయించిన సంగతి తెలిసిందే. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే ఈ నిర్మాణం పూర్తి కావాలని, తద్వారా స్థానిక రైతాంగానికి, ప్రజలకు ఉపయోగపడే విధంగా మార్కెట్‌ను వినియోగంలోకి తీసుకురావడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని చైర్మన్ అన్నారు. ?నూతన మార్కెట్ నిర్మాణం పూర్తయితే, వేములవాడ ప్రాంత రైతాంగానికి అనేక సేవలు, మెరుగైన సౌకర్యాలు లభించే అవకాశం ఉందని రొండి రాజు వ్యాఖ్యానించారు. ఇది రైతులకు తమ ఉత్పత్తులను విక్రయించడానికి మరింత అనుకూలమైన వేదికగా మారుతుందని, తద్వారా వారు మెరుగైన ధరలను పొందేందుకు ఆస్కారం ఉంటుందని అభిప్రాయపడ్డారు. ?ఈ సమావేశంలో చర్చించిన మరో ముఖ్యమైన అంశం %-% కోరుట్ల బస్టాండ్‌లో మార్కెట్ కమిటీకి చెందిన మూడు షటర్ల కాల పరిమితి ముగుస్తుండటంతో, వాటిని తిరిగి లీజుకి ఇచ్చేందుకు టెండర్ ప్రక్రియను వెంటనే చేపట్టాలని కమిటీ ఏకగ్రీవంగా తీర్మానించింది. ఈ నిర్ణయం ద్వారా కమిటీకి సంబంధించిన ఆస్తుల నిర్వహణ, ఆదాయ వనరులను పెంపొందించడం లక్ష్యంగా పెట్టుకున్నారు.?ఈ ప్రత్యేక సమావేశంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొని, వేములవాడ వ్యవసాయ మార్కెట్ అభివృద్ధికి సంబంధించిన అంశాలపై తమ వంతు సహకారం అందించడానికి సంసిద్ధత వ్యక్తం చేశారు.

# అక్రమంగా గంజాయి తరలిస్తున్న నిందుతుల అరెస్ట్,రిమాండ్

## ఎల్లారెడ్డిపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ గౌడ తెలిపారు

**ఎల్లారెడ్డిపేట నవంబర్ 18 (ప్రజా జ్యోతి )**



ఎల్లారెడ్డిపేట మండల కేంద్రానికి చెందిన మందాటి ప్రశాంత్ 31 , బుర్కా సాయి రాజ్ 20 నారాయణపూర్, గన్నగోని అరవింద్ 26 ఎల్లారెడ్డిపేట ,నిందితుల వద్ద 150 గ్రాముల గంజాయి సీజ్ చేసినట్టు ఎల్లారెడ్డిపేట సిఐ తెలిపారు .అక్రమంగా గంజాయి తరలించిన ,అమ్మిన, సేవించిన,కలిగి ఉన్న కఠిన చర్యలు తప్పవు వీరిని అరెస్టు చేసి రిమాండ్ పంపినట్టు సిఐ తెలిపారు .ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ఈ ముగ్గురు కరీంనగర్ జిల్లాలో గుర్తు తెలియని వ్యక్తుల వద్ద గంజాయి కొనుగోలు చేసి కొంతవారు తాగి కొంత గంజాయిని ఎల్లారెడ్డిపేట చుట్టుపక్కల గ్రామాల్లో అమ్ముతూ, నిన్నటి రోజున ఎల్లారెడ్డిపేట గ్రామ శివారులోని ధూమాల బ్రిడ్జి వద్ద గంజాయి అమ్మడానికి వస్తున్నారని పక్కా సమాచారంతో వారిని పట్టుకుని , గంజాయిని సీజ్ చేసి పోలీస్ స్టేషన్ను తీసుకువచ్చి కేసు నమోదు చేసి దర్యాప్తు జరిపి ఈ రోజున ఎల్లారెడ్డిపేట సిఐ బి. శ్రీనివాస్ గౌడ్ పై ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేసి గౌరవ జ్యూడిషియల్ మెజిస్ట్రేట్ సిరిసిల్ల గారి ముందు హాజరుపరచగా మెజిస్ట్రేట్ రిమాండ్కు పంపించినారు. జిల్లాలో గంజాయికి సంబంధించిన సమాచారం సబంధిత పోలీస్ వారికి, డయల్ 100 కి సమాచారం అందించి గంజాయి రహిత మండలంగా మార్చడంలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని సిఐబి శ్రీనివాస్ గౌడ్ కోరారు.

# జంగమయ్య శివాలయం వద్ద ఎంపీ నిధులతో బోరు ఏర్పాటు



**ముస్తాబాద్, నవంబర్ 18 ( ప్రజా జ్యోతి ):**

ముస్తాబాద్: ముస్తాబాద్ పట్టణంలోని పోతుగల్ రోడ్‌లో గల శ్రీ జంగమయ్య శివాలయం వద్ద ఎంపీ బండి సంజయ్ నిధులతో మంజూరైన బోరు మోటార్‌ను మంగళవారం రోజున ఏర్పాటు చేశారు. ఆలయానికి తాగునీటి కోసం ఎంతోకాలంగా ఎదురుచూసిన అవసరం ఈ బోరు ఏర్పాటు ద్వారా నివృత్తి కానుందని సభ్యులు పేర్కొన్నారు. ఎంపీ నిధులు మంజూరు చేసినందుకు ఆలయ కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో మండల అధ్యక్షులు క్రాంతి కుమార్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మట్టా వెంకటేశ్వర రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు మల్లారపు సంతోష్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి ఎదునూరి గోపికృష్ణ, చిట్నేని శ్రీనివాస్ రావు, మీసా శంకర్, మాజీ ఎంపీటీసీ కమిటీ సభ్యులు పద్మ, బుర్ర శ్రీనివాస్, వరి వెంకటేష్ పాల్గొన్నారు. అలాగే ఆలయ చైర్మన్ కొండ యాదగిరి, వైస్ చైర్మన్ బండి శ్రీనివాస్, అవధూత శేఖర్‌తో పాటు ఆలయ కమిటీ సభ్యులు హాజరయ్యారు.

# బీసీ జేఏసీ జిల్లా కో కన్వీనర్‌గా చెలుకల యుగేందర్ నియామకం

## జేఏసీ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపిన యుగేందర్

**ముత్తారం, నవంబర్ 18 (ప్రజాజ్యోతి)**



బీసీ జాయింట్ యాక్షన్ కమిటీ బీసీ జేఏసీ పెద్దపల్లి జిల్లా కోకన్వీనర్‌గా మండలంలోని పోతారం గ్రామానికి చెందిన చెల్కల యుగేందర్ యాదవ్ నియమితులయ్యారు జిల్లా కేంద్రంలో జరిగిన సమావేశంలో బీసీ జేఏసీ పెద్దపల్లి జిల్లా చైర్పర్సన్ దాసరి ఉష, కన్వీనర్ సత్యేంద్ర కొమురయ్య యాదవ్ ఆధ్వర్యంలో నియామక పత్రాన్ని అందజేశారు జెఏసీ రాష్ట్ర నాయకత్వం పిలుపు మేరకు బీసీ హక్కులు,సంక్షేమ కార్యక్రమాలు, రాజకీయ ప్రారంభ సామాజిక న్యాయం కోసం జేఏసీ చేపట్టబోయే ఆందోళనలు, అవగాహన కార్యక్రమాల్లో జిల్లా స్థాయిలో సమన్వయాన్ని బలోపేతం చేయడానికి కొత్త కమిటీని నియమించడం జరిగిందని అన్నారు.ఈ సందర్భంగా యుగేందర్ యాదవ్ మాట్లాడుతూ బీసీ వర్గాల అభ్యున్నతికి కట్టుబడి ఉంటానని, ప్రభుత్వాలు అమలు చేయాల్సిన హక్కుల కోసం ప్రజా ఉద్యమాలు బలోపేతం చేస్తానని అన్నారు.తమపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన జెఏసీ నాయకత్వానికి యుగేంధర్ కృతజ్ఞతలు తెలిపారు.

# బండ సురేందర్ రెడ్డి మరణం పేదలకు తీరని లోటు

## సి పి ఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి.

**కరీంనగర్ టౌన్, నవంబర్ 18 (ప్రజాజ్యోతి)**



ఫార్వర్డ్ బ్లాక్ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ బండ సురేందర్ రెడ్డి మరణం వామపక్ష ఉద్యమాలకు, పేదలకు తీరనిలోటని సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి అన్నారు. మంగళవారం బండ సురేందర్ రెడ్డి పార్థివ దేహానికి సిపిఎం జిల్లా నాయకులు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. సురేందర్ రెడ్డి అనేక ప్రజా ఉద్యమాలు నిర్వహించారని, ప్రజల సమస్యలపై నిరంతరం పోరాడే వ్యక్తి అని ఆయన సేవలను కొనియాడారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. నివాళులు అర్పించిన వారిలో సిపిఎం నగర కార్యదర్శి గుడికందుల సత్యం, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గిట్ల ముకుంద రెడ్డి, వర్ణ వెంకటరెడ్డి, జి.భీమసాహెబ్ తదితరులు ఉన్నారు.

# బండ సురేందర్ రెడ్డి పార్థీవ దేహానికి నివాళులర్పించిన ఏ ఐ ఎఫ్ బి జాతీయ ప్రధాన కార్యదర్శి దేవరాజన్



**కరీంనగర్ టౌన్, నవంబర్ 18 (ప్రజాజ్యోతి)**

ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండ సురేందర్ రెడ్డి అనారోగ్యంతో సోమవారం రాత్రి కరీంనగర్ నగరంలోని హౌసింగ్ బోర్డ్ కాలనీలో ఆయన నివాసంలో మృతి చెందడం జరిగింది.బండ సురేందర్ రెడ్డి అంతిమయాత్ర మంగళవారం నిర్వహించగా ఢిల్లీ నుండి విచ్చేసిన జాతీయ ప్రధాన కార్యదర్శి దేవరాజన్ తెలంగాణ పార్టీ నాయకులతో కలిసి బండ సురేందర్ రెడ్డి పార్థీవ దేహం పై ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్యాక్ పార్టీ జెండా కప్పి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా జాతీయ ప్రధాన కార్యదర్శి దేవరాజన్ మాట్లాడుతూ బండ సురేందర్ రెడ్డి రెండు దశాబ్ద కాలంగా పార్టీ నిర్మాణానికి సేవలు చేశారని కొనియాడారు బండ సురేందర్ రెడ్డి ఆశయ సాధనకై నిరంతరం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఇటీవల కాలంలో హైదరాబాద్ నిర్వహించిన పార్టీ జాతీయ మహాసభలు విజయవంతంగా నిర్వహించారని తెలిపారు. బండ సురేందర్ రెడ్డి ఆశయ సాధనకు నిరంతరం కృషి చేస్తామని అన్నారు. ఈ అంతిమయాత్రలోఫార్వర్డ్ బ్లాక్ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి దేవరాజన్ తో పాటు పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు అంబటి జోజి రెడ్డి జిల్లా పార్టీ అధ్యక్షులు కోమటిరెడ్డి తేజ్ దీప్ రెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి శేఖర్ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి సుందర రామరాజు, రాష్ట్ర నాయకులు ఆర్ వి ప్రసాద్ గొల్లపల్లి రాజు గౌడ్, బుచ్చిరెడ్డి ,అందె బీరన్న, అతికం రాజశేఖర్ గౌడ్, రాహుల్, అఖిమ్ నవీద్, సూర్య కిరణ్, రోహిత్ బద్రీనేత ,ప్రశాంత్, దయానంద్, గణేష్ మురళి తదితరులు పాల్గొన్నారు.

**బండ సురేందర్ రెడ్డి పార్థీవ దేహానికి నివాళులర్పించిన పలువురు నేతలు**

బండ సురేందర్ రెడ్డి మృతదేహానికి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ మాజీ ఎమ్మెల్యేలు పుట్ట మధుకర్ కోరుకంటి చందర్ సుద్దాల దేవయ్య, మాజీ ఎమ్మెల్సీ నాగదాసు లక్ష్మణరావు,బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు జివి రామకృష్ణారావు సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ సిపిఎం జిల్లా కార్యదర్శి వాసుదేవరెడ్డి పలు వామపక్ష పార్టీ నాయకులు న్యాయవాదులు జర్నలిస్టు తదితరులు పెద్ద ఎత్తున బండ సురేందర్ రెడ్డి పార్థీవ దేహానికి నివాళులర్పించారు.

# భీమన్న ఆలయంకు వచ్చే భక్తులకు అన్ని వసతులు కల్పించాలి

**- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ - అధికారులతో ప్రభుత్వ విప్ సమీక్ష**

**వేములవాడ, నవంబర్ - 18, (ప్రజాజ్యోతి):** వేములవాడ కు వచ్చే భక్తులకు అన్ని వసతులు కల్పించాలని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఆదేశించారు. భక్తులకు కల్పించాల్సిన వసతులపై ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గీతే, వివిధ శాఖల అధికారులతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ముందుగా భీమేశ్వర స్వామి ఆలయానికి రోజు ఎందరు భక్తులు వస్తున్నారు, ఏ మొక్కులు చెల్లించుకుంటున్నారో ఆరా తీశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడారు. భీమేశ్వరస్వామి ఆలయానికి వచ్చే భక్తుల సంఖ్య అనుగుణంగా ఆలయంలో వసతులు కల్పించాలని సూచించారు. క్యూలైన్లు, వివిధ ప్రత్యేక పూజలు, మొక్కులు చెల్లించుకునేందుకు భక్తులకు ఏర్పాట్లు



చేయాలని ఆదేశించారు. శ్రీ రాజ రాజేశ్వర స్వామి ఆలయం ముందు ఉన్న రావి చెట్టు వద్ద భక్తులకు కల్పించాల్సిన సౌకర్యాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ రమాదేవి, వేములవాడ ఆర్డీఓ రాధాభాయ్, ఆర్ అండ్ బీ ఈఈ నరసింహాచారి, ఆలయ ఈఈ రాజేష్, వేములవాడ మున్సిపల్ మేనేజర్ సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్లను త్వరితగతిన పూర్తి చేయాలి

**ఎంపీడీఓ స్నిగ్ధ**

**కోనరావుపేట: నవంబర్.18(ప్రజాజ్యోతి)**



ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని కోనరావుపేట ఎంపీడీవో స్నిగ్ధ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం కోనరావుపేట మండలం మామిడి పల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని ఎంపీఓ ఆరిఫ్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని వేగవంతం చేయాలన్నారు. ఏవైనా సమస్యలుంటే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఇసుక సమస్య ఉంటే తహసీల్దార్ తో మాట్లాడి పర్మిషన్ ఇచ్చేలా చూస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పేదల సొంతింటి కలను నెరవేర్చేందుకు కృషి చేస్తుందని, లబ్ధిదారులు ఇండ్ల నిర్మాణాన్ని పూర్తిచేసుకుని సొంతింటి కలను సహకారం చేసుకోవాలన్నారు. అనంతరం మూలవాగు పై తెగిపోయిన కాజ్ వే ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ సాసాల మల్లారెడ్డి, పంచాయతీ సెక్రటరీ సతీష్, ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులు, సాగర్ సిబ్బంది గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థులకు బ్లాంకెట్లు, నోటు బుక్కులు అందజేత

**కరీంనగర్ టౌన్, నవంబర్ 18( ప్రజాజ్యోతి)**

రాంనగర్ లోని కళాశాల ఎస్సీ వసతి గృహంలో సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేసి అక్కడే విద్యార్థులతో కలిసి రాత్రి బస చేశారు. విద్యార్థులందరికీ 150 రగ్గులు(బ్లాంకెట్లు), నోటు బుక్కులు, క్రికెట్ కిట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం విద్య, వైద్యానికి తగిన ప్రాధాన్యత ఇస్తుందని విద్యార్థులకు పౌష్టిక ఆహారం అందించాలని మెస్ చార్జీలు పెంచడం జరిగిందని అన్నారు. చలి తీవ్రత దృష్ట్యా విద్యార్థులందరికి 150 బ్లాంకెట్లు వాటితో పాటు 600 నోటు బుక్కులు, క్రికెట్ కిట్లు పంపిణీ చేశారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందిస్తున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు.



అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేసి అక్కడే బస చేశారు. ఈ కార్యక్రమంలో కొరివి అరుణకుమార్, మేకల నర్సయ్య, గుండటి శ్రీనివాస్ రెడ్డి, గంధం శ్రీనివాస్ గౌడ్, పెద్దిగారి తిరుపతి, వంగ హరీష్ గౌడ్, మునిగంటి అనిల్, కొట్టె ప్రభాకర్, కాంపెల్లి కీర్తి కుమార్, సిద్ది లక్ష్మణ్, వార్డున్ అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# గొర్రెల పెంపకం దారుల సహకార సంఘం సభ్యుల ఎన్నిక

**జమ్మికుంట, నవంబర్18 (ప్రజాజ్యోతి):**




ప్రాథమిక గొర్రెల పెంపకం దారుల సహకార సంఘం ఎన్నికలు మంగళవారం కరీంనగర్ లో నిర్వహించారు. కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు గా భాషవేణి మల్లేష్ యాదవ్ ను ఎన్నుకున్నారు. వీణవంక మండల బేతిగల్ కి చెందిన చౌటపల్లి రంజిత్ యాదవ్ జిల్లా డైరెక్టర్ గా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... తమపై నమ్మకంతో ఎన్నుకున్నందుకు ధన్యవాదాలు తెలిపారు.. గొర్రెల పెంపకం దారుల హక్కుల కోసం పోరాడుతూ, అభివృద్ధి ధ్యేయంగా సహకార సంఘ సభ్యుల సంక్షేమం కోసం పనిచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వీణవంక మండల అధ్యక్షులు మర్రి స్వామి యాదవ్, ప్రాథమిక గొర్రెల పెంపకం సంఘ అధ్యక్షులు బావు సంపత్ యాదవ్, కర్రె లింగయాదవ్, మేకల కొమురయ్య, పిల్లి రవి యాదవ్, బావు సంపత్, గుంపుల సంపత్ పాల్గొన్నారు.

# ప్రభుత్వ దవాఖానలో మెరుగైన వైద్య సేవలందించాలి

**కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్**

**సీఎస్ఆర్ కింద 1.80 కోట్ల విలువైన పరికరాలు అందజేత**

**వేములవాడ, నవంబర్ 18, (ప్రజాజ్యోతి):** ప్రభుత్వ దవాఖానలో వైద్యులు రోగులకు మెరుగైన వైద్య సేవలను అందించాలని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ సూచించారు. సీఎస్ఆర్ కింద వేములవాడ ఏరియా ఆసుపత్రికి అందించిన రూ. కోటి 80 లక్షల విలువైన వైద్య పరికరాలను మంగళవారం కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి, ఎమ్మెల్సీ చిన్నమైల్ అంజిరెడ్డి, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆపరేషన్ థియేటర్, ఇతర విభాగాల్లో ఏర్పాటు చేసిన పరికరాలను పరిశీలించి, వాటి వినియోగం పై అడిగి తెలుసుకున్నారు. అనంతరం కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి మాట్లాడారు. ప్రజలకు ప్రభుత్వ దవాఖానలో మెరుగైన వైద్య సేవలు అందించాలని ఉద్దేశ్యంతో సీఎస్ఆర్ కింద కోటి 80 లక్షల రూపాయల విలువైన వైద్య పరికరాలను అందించామని తెలిపారు. వైద్యులు ఆయా పరికరాలను పూర్తిస్థాయిలో వినియోగించాలని ఆదేశించారు. ప్రజలు ఆయా సేవలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఆసుపత్రిలో ఖాళీగా ఉన్న వైద్య పోస్టులను భర్తీ చేయాలని ఆదేశించారు. ఈసీజీ మిషన్లు, మల్టీ మానిటర్, ఆటో క్లేవ్ లార్జ్, డైతెర్మి మిషన్, డబుల్ డోర్ ఓటిలైట్, అనస్థీషియా వర్క్



స్టేషన్, ఫెటల్ మానిటర్ సీటీజీ, ఈఎన్టీ సర్జికల్ మైక్రో స్కోప్, మార్చురీ క్యాబినెట్ ఫోర్ బాడీ, జనరల్ సర్జరీ ఓటి టేబుల్, ఎమర్జెన్సీ రికవరీ ట్రోలీ, చైర్ త్రీ సీటర్, ఈఎన్ టీ హెడ్ లైట్, సిరంజ్ పంప్ యూనిట్, క్లినికల్ సక్షన్ ఆపరేటస్ పరికరాలు అందుబాటులోకి వచ్చాయి. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ రాధాభాయ్, తహసీల్దార్ విజయ్ ప్రకాశ్ రావు, ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ పెంచలయ్య, జిల్లా వైద్యాధికారి డాక్టర్ రజిత, తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా కార్తీక మహోత్సవాలు

**ఆకట్టుకున్న సాంస్కృతిక ప్రదర్శనలు**

**ఉత్సవాల్లో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

**వేములవాడ, నవంబర్ 18, (ప్రజాజ్యోతి):**



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో కార్తీక మహోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. దేవాదాయ ధర్మాదాయ శాఖ, తెలంగాణ ప్రభుత్వం పరంపర సంస్థ హైదరాబాద్ సంయుక్తంగా కార్యక్రమాలు నిర్వహిస్తోంది. మంగళవారం భీమేశ్వర సదన్ ప్రాంగణంలో ఆలయ డిఈలు రఘునందన్, మైపాల్ రెడ్డి, జి శ్రావణ్ కుమార్, జయకుమారి, బ్రహ్మన్న శ్రీనివాస్, జి అశోక్ కుమార్ జ్యోతి ప్రజ్వలన చేసి సాంస్కృతిక ఉత్సవాలు ప్రారంభించారు. ఈ ఉత్సవాలకు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ విచ్చేయగా, ఆలయ ఈఓ ఎల్ రమాదేవి పుష్పగుచ్ఛంతో మర్యాదపూర్వకంగా స్వాగతం పలికారు. అనంతరం ఆది శ్రీనివాస్ కార్యక్రమాలు తిలకించారు. ఈ ఉత్సవాల్లో ఆంధ్రనాట్యం, పేరిణి శివతాండవ నృత్య ప్రదర్శనలు భక్తులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ సాంస్కృతిక వేడుకల్లో ఆచార్య గురు కళా కృష్ణ నాయకత్వంలో వారి శిష్య-ప్రశిష్యులు పుష్పాంజలి, దేవి స్తోత్రం, పంచలింగ స్తోత్రం, మేలప్రాప్తి, శివపంచలింగ శబ్దాలు తదితర నృత్యావిష్కరణలు అందించారు.

# ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం..

**ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

**వేములవాడ, నవంబర్ 18, (ప్రజాజ్యోతి):** పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం అని ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. రుద్రంగి మండల కేంద్రంలో అర్హులైన 17 మంది లబ్దిదారులకు 05 లక్షల 28 వేల విలువ గల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మంగళవారం పంపిణీ చేశారు. లబ్దిదారులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు ధన్యవాదాలు తెలిపారు.



## తిమ్మాపూర్ నుండి పోరండ్ల వరకు రోడ్డు నిర్మాణ పనులు వెంటనే చేపట్టాలని అఖిలపక్షాల ధర్నా

**తిమ్మాపూర్ నవంబర్ 18 (ప్రజాజ్యోతి)**




కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండల కేంద్రంలో మంగళవారం అఖిలపక్ష పార్టీల ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తిమ్మాపూర్ నుండి పోరండ్ల వరకు రోడ్డు నిర్మాణ పనులు వెంటనే చేపట్టాలని లేకుంటే ఈ ధర్నాను ఉధృతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్ని పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సాయం అందించిన మాజీ వైస్ ఎంపీపీ తుమ్మనపల్లి




**తిమ్మాపూర్ నవంబర్ 18 (ప్రజాజ్యోతి)**

కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం గొల్లపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మామిడి విద్యసాగర్ లారీ డ్రైవర్‌గా జీవనం సాగిస్తున్నాడు. గత నెలలో లారీపై నుంచి ప్రమాదవశాస్తు పడిపోవడంతో నడుము వెన్నుపూస ఇరిగి, తలకు దెబ్బ తగిలి తీవ్ర గాయలు కాగా వెంటనే గమనించిన స్థానికులు ఆసుపత్రి కి తరలించారు. చికిత్స కోసం కుటుంబ సభ్యులు 10 లక్షలదాకా అప్పు చేశారు. వెన్నుపూస విరగడంతో అతడు మంచానికే పరిమితం అయ్యాడు. మెరుగైన వైద్యం కోసం కుటుంబ సభ్యులు అపన్న హస్తం కోసం ఎదురుచూస్తున్నారు. ఇట్టి విషయం తెలుసుకున్న మాజీ వైస్ ఎంపీపీ తుమ్మనపల్లి శ్రీనివాసరావు విద్యాసాగర్ ఇంటికివెళ్లి 15వేల ఆర్థిక సాయం చేశారు.

## మద్యం సేవించి విధులకు హాజరు

### - సస్పెండ్ చేసిన జెడ్పి సీఈవో

**రామడుగు, నవంబర్ 18(ప్రజాజ్యోతి)**



PROCEEDINGS OF THE CHIEF EXECUTIVE OFFICER, ZPP KARIMNAGAR
PRESENT: SRI M.SRINIVAS, M.A ,M.Ed.,

Proc.No. A3/655/2025. Date: 18 .11.2025.

Sub:- ZPP Karimnagar – Establishment – Sri Syed Rafeeq, Office Subordinate , ZPHS Gopalraopet of Ramadugu Mandal – Attending duties in a drunken state - placed under suspension under Rule 8 (1) of TSCS (CC&A) Rules 1991- Pending disciplinary proceedings – orders – Issued.

Ref:- 1. Headmaster, ZPHS Gopalraopet, Mandal Ramadugu complaint, Dt.10.11.2025
2. The Chairperson, Child Welfare Committee, Karimnagar report, Dt. 10.11.2025
3. The District Educational Officer,Karimnagar Lr.No. 132/A3/2025 Dated:17.11.2025.
4. Note approval of the District Collector, Karimnagar Dated 17.11.2025

***

ORDER:

Whereas it has come to the notice of the undersigned who is the competent authority that, prima facie established that Sri Syed Rafeeq, Office Subordinate, ZPHS Gopalraopet of Ramadugu Mandal has indulged in repeated misconduct by attending duty in a drunken state, creating an unsafe atmosphere for the students.

And whereas the undersigned after careful consideration of the available material and having due regard to the circumstances of the case, is satisfied that it is necessary to place Sri Syed Rafeeq, Office Subordinate, ZPHS Gopalraopet of Ramadugu under suspension.

In view of the above circumstances, therefore in exercise of the powers conferred by sub rule (1) of Rule 8 of Telangana State Civil Services (CCA) Rules 1991, the under signed hereby place Sri Syed Rafeeq, Office Subordinate, ZPHS Gopalraopet of Ramadugu Mandal under suspension with immediate effect and he shall continue to be under suspension until the conclusion of the disciplinary proceedings. The individual is eligible for subsistence allowance as per FR.53 Rules.

It is ordered that during the period of this orders remains in force, Sri Syeed Rafeeq, Office Subordinate, ZPHS Gopalraopet, Ramadugu (M ) not leave the headquarters without obtaining the prior permission of the undersigned.

The Headmaster, ZPHS Gopalraopet of Ramadugu Mandal is directed to serve this suspension order to the individual and submit the receipt copy of the individual to this office immediately.

Chief Executive Officer,
ZPP Karimnagar.

To

Sri Syed Rafeeq, Office Subordinate, ZPHS Gopalraopet of Ramadugu Mandal (through Headmaster, ZPHS Gopalraopet of Ramadugu Mandal )
The Head Master, ZPHS Gopalraopet, Ramadugu ( M ) for necessary action.

మద్యం సేవించి విధులకు హాజరైన అటెండర్ను అధికారులు సస్పెండ్ చేసిన ఘటన రామడుగు మండలం గోపాలరావుపేట ప్రభుత్వ పాఠశాలలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే రామడుగు మండలం గోపాల్ రావు పేట జెడ్పి ఉన్నత పాఠశాలలో మహమ్మద్ రఫిక్ అనే వ్యక్తి అటెండర్ గా విధులు నిర్వర్తిస్తున్నాడు. కాగా పాఠశాలకు ప్రతి రోజు మద్యం సేవించి విధులకు హాజరవుతున్నందుకు జెడ్పి సీఈవో అటెండర్ రఫిక్ ను సస్పెండ్ చేస్తున్నట్లు మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు.

# సేకరించిన ధాన్యం తరలింపునకు ప్రత్యేక చర్యలు

**ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

**మిల్లులకు తరలించేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లు చేయాలి**

**అనుకున్న స్థాయిలో లారీ కాంట్రాక్టర్ వాహనాలు ఏర్పాటు చేయాలి**

**ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

**జిల్లాలో ధాన్యం కొనుగోలు, తరలింపు తదితర అంశాలపై ప్రభుత్వ విప్, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ అధికారులతో సమీక్ష సమావేశం**

**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి నవంబర్ 18 (ప్రజా జ్యోతి)**



రాజన్న సిరిసిల్ల జిల్లాలోని అన్ని కొనుగోలు కేంద్రాల్లో రైతుల నుంచి సేకరించిన ధాన్యం తరలింపులకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. జిల్లాలో ధాన్యం సేకరణ, సేకరించిన ధాన్యం మిల్లులకు తరలింపు, తదితర అంశాలపై ఆయా శాఖల అధికారులతో జిల్లా సమీకృత కార్యాలయంలో మంగళవారం సమావేశం నిర్వహించగా, ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరై సమీక్షించారు. ఇప్పటివరకు లక్ష మెట్రిక్ టన్నులు సేకరించామని అధికారులు వివరించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడారు. రైతుల సంక్షేమమే తమ ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. రైతులు ధాన్యం విక్రయించడంలో ఎలాంటి ఇబ్బందులు పడవద్దని సీఎం రేవంత్ రెడ్డి, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఇప్పటికే ఆదేశాలు జారీ చేశారని గుర్తు చేశారు. కొనుగోలు కేంద్రాల్లో సేకరించిన ధాన్యాన్ని తరలించేందుకు ఒప్పందం చేసుకున్న లారీల కాంట్రాక్టర్ జిల్లాలోని ఐదు రూట్లలో దాదాపు 500 లారీలు సమకూర్చాల్సి ఉందని తెలిపారు. ఇప్పటికిప్పుడు ధాన్యం తరలింపునకు ప్రత్యామ్నాయంగా లారీలను సిద్ధంగా ఉంచాలని తెలిపారు. రైస్ మిల్లులలో కూలీల ఇబ్బంది లేకుండా కూడా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆయా శాఖలు సమన్వయంతో పనిచేసి ధాన్యం సేకరించాలని రైతులకు ఇబ్బందులు కలగకుండా అన్ని చర్యలు తీసుకోవాలని తెలిపారు. సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, డిఆర్డిఓ శేషాద్రి, డీసీఎస్ఓ చంద్రప్రకాశ్, జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జలీ బేగం, డిసిఓ రామకృష్ణ, డిటివో లక్ష్మణ్, మార్కెటింగ్ అధికారి ప్రకాశ్, మార్క్ ఫెడ్ అధికారి హబీబ్, ఏవో మెప్మా మీర్జా ఫసహత్ అలీ బేగ్, లారీల కాంట్రాక్టర్లు, తదితరులు పాల్గొన్నారు.

## సుల్తానాబాద్ గుడి మిట్టపల్లి శ్రీ రాజరాజేశ్వర ఆలయంలో అన్నదాన కార్యక్రమం

### ప్రత్యేక పూజలు నిర్వహించిన భక్తులు

**సుల్తానాబాద్ నవంబర్ 18 (ప్రజాజ్యోతి)**




సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని గుడి మిట్టపల్లి గ్రామంలో కార్తీకమాస ప్రత్యేక కార్యక్రమాలు మంగళవారం భక్తి శ్రద్ధల నడుమ వైభవంగా జరిగాయి. శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామివారి అనుగ్రహం పొందారు. ఉదయం నుంచి ఆలయ ప్రాంగణం భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అర్చకుడు అశోక్ వేదఘోషలతో స్వామివారికి రుద్రాభిషేకం, లఘున్యాసాలు, విశేష పూజలు నిర్వహించారు. కార్తీకమాసంలో శివారాధనకు అపారమైన పుణ్యఫలం ఉందని అర్చకులు భక్తులకు తెలియజేశారు. పూజా కార్యక్రమాల అనంతరం నిర్వాహకులు భక్తులకు మహాప్రసాదం పంపిణీ చేశారు. అన్నదానంలో పాల్గొనేందుకు సుల్తానాబాద్ పట్టణం, పరిసర ప్రాంత భక్తులు తరలివచ్చారు. భక్తులు యువత, సేవా దళాలు ఏర్పాట్లలో చురుకుగా పనిచేయడంతో కార్యక్రమం చక్కగా సాగింది. కార్తీకమాసం మొత్తం ప్రత్యేక పూజలు, హారతులు, దీపారాధనలు నిర్వహించనున్నట్లు ఆలయ అర్చకులు అశోక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పన్నాల రాములు, గాజుల రాజ మల్లు, ఆకుల రాములు, కూకట్ల నాగరాజు, కొమురవెల్లి భాస్కర్ దుగ్యాల సంతోషరావు చకిలం మారుతి, మాదూరి శ్రీనివాస్, ఐతూ రమేష్, రవీందర్, పెద్ద ఎత్తున మహిళలు భక్తులు పాల్గొన్నారు.

## టీఎన్జీవో ఆధ్వర్యంలో డబ్ల్యూజేఐ నూతన కార్యవర్గానికి ఘన సన్మానం

**జర్నలిస్టులు సమాజ నిర్దేశకులు**

**టీఎన్జీవోల జిల్లా అధ్యక్షుడు దారం శ్రీనివాసరెడ్డి**



**కరీంనగర్ టౌన్ నవంబర్ 18(ప్రజాజ్యోతి)**

జర్నలిస్టులు సమాజ నిర్దేశకులని టీఎన్జీవోల సంఘం జిల్లా అధ్యక్షుడు దారం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య జర్నలిస్టులు వారధిలా పనిచేస్తున్నారని కొనియాడారు. మంగళవారం స్థానిక వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా కరీంనగర్ జిల్లా శాఖ కార్యాలయంలో నూతనంగా ఎన్నికైన జిల్లా కార్యవర్గాన్ని వారు అభినందించి, శాలువలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు, ఉద్యోగుల జేఏసీ జిల్లా చైర్మన్ దారం శ్రీనివాస్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి సంగెం లక్ష్మణ్ రావు, రాష్ట్ర కార్యదర్శి హర్మిందర్ సింగ్, జిల్లా కోశాధికారి ముప్పిడి కిరణ్ కుమార్ రెడ్డి డబ్ల్యూజెఐ నూతన అధ్యక్షుడు దారం జగన్నాథరెడ్డి, ఉపాధ్యక్షుడు మొగురం రమేష్, సంయుక్త కార్యదర్శి గంగిపల్లి రమేష్, కోశాధికారి చిటుమల్ల మహేందర్, కార్యవర్గ సభ్యులు ఏనుగు శ్రీనివాసరెడ్డి, రామకృష్ణ తదితరులను శాలువాలతో సన్మానించారు. డబ్ల్యూజెఐ నూతన కార్యవర్గం జర్నలిస్టుల ఐక్యత,హక్కుల సాధన కోసం కృషి చేస్తుందనే ఆశాభవాన్ని ఎన్జీవోల నాయకులు వ్యక్తం చేశారు. కొత్తగా బాధ్యతలు స్వీకరించిన కమిటీ సభ్యులు, జర్నలిస్టుల సమస్యల పరిష్కారం దిశగా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా పత్రికా రంగంలో సేవలు, యూనియన్ కార్యకలాపాలు, భవిష్యత్ కార్యాచరణపై నాయకులు పరస్పరం చర్చించారు. కార్యక్రమంలో డబ్ల్యూజెఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తాడూరు కరుణాకర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు టి సత్యనారాయణ పాల్గొన్నారు.

# తరుగు పేరుతో ధాన్యంపై కోతలు మానుకోవాలి

**మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్**

**మొక్కుబడిగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు**

**దళారులకు ప్రైవేట్ వ్యాపారులకు మేలు చేయడానికె కొనుగోలు చేయడం లేదు**

**స్థానిక బిఆర్ఎస్ నాయకులతో కొనుగోలు కేంద్రాల్లో రైతులతో మాట్లాడిన మాజీ ఎంపీ వినోద్ కుమార్**



**గంగాధర నవంబర్ 18 (ప్రజాజ్యోతి)**

వరిధాన్యం కొనుగోలు కేంద్రాలలో ధాన్యం పోసి ఇరవై రోజులు గడుస్తున్నా జాప్యం ఎందుకు జరుగుతుందని కరీం నగర్ మాజీ ఎంపీ వినోద్‌కుమార్ మండిపడ్డారు. గంగాధర మండలంలోని వెంకంపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని, మంగళవారం మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్, చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ స్థానిక బిఆర్ఎస్ నాయకులతో కలిసి సందర్శించారు. పలువురు రైతులు ధాన్యం పోసి ఇరవై రోజులు గడుస్తున్నా తమను ఎవ్వరు పట్టించుకోవటం లేదని వాపోయారు. ఈ సందర్బంగా మాజీ ఎంపీ వినోద్ కుమార్ మాట్లాడుతూ... కేంద్రాలలో ధాన్యం కుప్పలు పోసుకొని కొనుగోలుకు ఎదురు చూస్తున్నా పట్టించుకోక పోవటం ఏమిటని ఆయన మండిపడ్డారు. కేసీఆర్ పాలనలో కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేవన్నారు. కొనుగోలు కేంద్రాల ద్వారా రైతులు పండించిన వరి ధాన్యాన్ని కొనుగోలు చేయడంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండడంతో రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు అని అన్నారు. తేమ వంటి కారణాలు చూపి అడ్డగోలుగా బస్తాకు నాలుగైదు కిలోలు కట్ చేస్తుండడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. అంతేకాకుండా కేంద్రాలు ఏర్పాటు చేయటంలో కూడా ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందని, తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. పండించిన ధాన్యం సరైన సమయంలో అమ్ముడుపోక రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు అని మండి పడ్డారు. ఈ సమస్యలన్నింటినీ తమకు అనుకూలంగా మార్చుకునే పనిలో దళారులు పడ్డారని అన్నారు.ప్రభుత్వం సకాలంలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయటం లేదని, ఫలితంగా ప్రైవేటు వ్యక్తులకు అమ్ముకోవాల్సి వస్తోందని అన్నారు. పచ్చి వడ్లకు రూ. 1,650 చెల్లిస్తున్నారు. సరైన సమయంలో కేంద్రాలు ఏర్పాటు చేయకపోవటంతోనే ఈ సమస్య తెలెత్తిందని అన్నారు. నెలల తరబడి వడ్లు కల్లాల వద్దే ఉంటున్నాయిని, దీన్ని దళారులు వారికి అనుకూలంగా మలుచుకొని తక్కువ ధరకు వడ్లే కొంటున్నారని, ఎకరాకు రూ. 30 నుంచి రూ. 35వేల వరకు ఖర్చు వస్తోంది. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రంలో క్వింటాల్ కు రూ. 2వేలకు పైగా చెల్లిస్తే... బయట 1600 రూపాయలకు అమ్ముకోవాల్సి వస్తోంది. ఫలితంగా రైతులు నష్టపోతున్నారు. కల్లాల నుంచి కొనుగోలు కేంద్రాలకు ట్రాక్టర్లలో తరలించటం కూడా కష్టతరంగా మారింది. వీటికి అదనంగా లేబర్ ఛార్జీలు అవుతున్నాయి. ప్రభుత్వం ఈ సమస్యలపై దృష్టిపెట్టాలి. కోతలకు ముందే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని, టోకెన్ సిస్టమ్ ద్వారా వడ్ల కొనుగోలు చేయాలి" అని వినోద్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మాజీ ఎమ్మెల్యే రవిశంకర్ మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలను మొక్కుబడిగా ప్రారంభించి ధాన్యం కొనుగోలు చేయకపోవటం ప్రభుత్వ వైఫల్యం కాదా అని ప్రశ్నించారు. దళారులకు, ప్రైవేటు వ్యాపారులకు మేలు చేయటానికి బోనస్ 500 రూపాయలను ఎగ్గొట్టడానికి కొనుగోళ్లు చేయటం లేదన్నారు.

# ఆయిల్ పామ్ విస్తీర్ణం పెంపునకు పటిష్ట ప్రణాళిక

**ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**లాభసాటి ఆయిల్ పామ్ పంటపై రైతులకు అవగాహన కల్పించాలి**

**ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణ లక్ష్యాల సాధనపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించిన ఇంచార్జి కలెక్టర్**




**రాజన్న సిరిసిల్ల, ప్రతినిధి నవంబర్ – 18 (ప్రజాజ్యోతి)**

ఆయిల్ పామ్ పంట విస్తీర్ణం పెంపునకు పటిష్ట ప్రణాళిక అమలు చేయాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణ లక్ష్యాల సాధనపై ఉద్యానవన శాఖ, వ్యవసాయ శాఖ, సహకార శాఖ అధికారులతో మంగళవారం సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు. దేశ అవసరాలకు సరిపడా వంట నూనె మన దగ్గర పండటం లేదని, విదేశాల నుంచి దిగుమతి చేసుకోవాల్సిన పరిస్థితి ఉందని, దీనివల్ల దేశానికి కోట్లలో నష్టం వస్తుందని అన్నారు. ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణ పెరగడం వల్ల రైతులకు అధిక లాభం జరగడంతో పాటు దేశానికి కూడా ఎంతో మేలు చేకూరుతుందని తెలిపారు. ఆయిల్ పామ్ పంట విస్తరణ కోసం ప్రభుత్వం అనేక సబ్సిడీలను అందిస్తుందని, రైతులకు అంతర్ పంటల ద్వారా మొదటి మూడు సంవత్సరాలు ఆదాయం లభిస్తుందన్నారు. జిల్లాలో 2025–26 ఆర్థిక సంవత్సరానికి 4 వేల ఎకరాలలో ఆయిల్ పామ్ పంట సాగు విస్తీర్ణం లక్ష్యమని తెలిపారు. జిల్లాలో ఉన్న 24 పీఏసీఎస్ ల ద్వారా ఒక్కో పీఏసీఎస్ కు 120 ఎకరాలు, ఉద్యానవన శాఖ అధికారులకు వంద ఎకరాలు, వ్యవసాయ శాఖ ఏఓ లకు 20 ఎకరాలు, ఏఈవో లకు 10 ఎకరాలు లక్ష్యం సాధించాలని అన్నారు. ఆయిల్ పామ్ సాగుకు ఆసక్తిగా ఉన్న రైతుల రిజిస్ట్రేషన్, పరిపాలన మంజూరు ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలని సూచించారు. ఆయిల్ పామ్ సాగుకు ఆసక్తి చూపుతున్న రైతుల వద్ద నుంచి మొక్కలు, డ్రిప్ ఏర్పాటుకు రైతుల వాటా డీడీలను సేకరించి సంబంధిత ఏజెన్సీల ద్వారా డ్రిప్ సౌకర్యం సత్వరమే అందేలా చూడాలని, నిర్దేశిత లక్ష్యం ప్రకారం ఆయిల్ పామ్ సాగు ప్లాంటేషన్ పూర్తి చేయాలని ఆదేశించారు.జూలై నుంచి ఇప్పటిదాకా 67 మంది రైతుల నుంచి 257 ఎకరాల్లో 110 టన్నులు సేకరించి, రూ.19,681 టన్నుకు మద్దతు ధర వచ్చిందని, ప్రీ యూనిక్ కంపెనీ సేకరించడం జరిగిందని తెలిపారు. సిద్దిపేట జిల్లాలో కంపెనీ ఉందని, రైతులకు పంట విక్రయించేందుకు ఇబ్బందులు ఉండవని స్పష్టం చేశారు.ఆయిల్ పామ్ పంట సాగుతో లాభాలు, సాగు విధానం, మద్దతు ధర, తదితర అంశాలపై రూపొందించిన కరపత్రాన్ని ఇంచార్జి కలెక్టర్ ఆవిష్కరించారు. సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి లత, జిల్లా కో ఆపరేటివ్ అధికారి రామకృష్ణ, హార్టికల్చర్ అధికారులు వి.గోవర్ధన్, లోకేష్, కంపెనీ ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్యాలయంలో మాదకద్రవ్యాల నిర్మూలనకై ప్రతిజ్ఞ

**పిల్లల పట్ల అప్రమత్తంగా ఉండాలి**

**జమ్మికుంట, నవంబర్18(ప్రజాజ్యోతి):**



కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు నశాముక్త భారత్ అభియాన్ లో భాగంగా మెప్మా ఆధ్వర్యంలో డ్రగ్స్ రహిత నిర్మూలనకై జమ్మికుంట మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ అధ్యక్షతన ప్రతిజ్ఞ నిర్వహించారు. మంగళవారం పాత మున్సిపల్ ఆవరణలో మెప్మా ఆర్పీలు ఓబీలు సంఘ సభ్యులు ప్రతిజ్ఞ లో పాల్గొన్నారు. తల్లిదండ్రులు పిల్లల పట్ల ఎల్లప్పుడు జాగ్రత్తగా ఉండాలని పాఠశాలలకు కళాశాలకు వెళ్లే విద్యార్థుల పై నిఘ పెట్టాలని సూచించారు.. డ్రగ్స్ మత్తులో పడి బానిసలుగా మారుతున్నారని అలాంటి వారి పట్ల అధికారులకు సమాచారం అందించాలని ఆయన అన్నారు. నేను డ్రగ్స్ కు దూరం దూరంగా ఉంటానని, డ్రగ్స్ అమ్మకం, కొనుగోలు సరఫరా చేసే వారి పట్ల సమాచారం తెలిసిన యెడల అధికారులు తెలియజేస్తానని, డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వ సంకల్పంలో భాగస్వామ్యం అవుతానని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ జి రాజిరెడ్డి, జూనియర్ అకౌంటు ఆఫీసర్ రాజశేఖర్ రెడ్డి, ఏ ఈ వికాస్, టిపిబిఓ దీపిక, సీనియర్ అసిస్టెంట్ లు వాణి, భాస్కర్, శ్రీనివాస్, సానిటరీ ఇన్స్పెక్టర్ మహేష్, సదానందం ఐ సి డి ఎస్ సూపర్వైజర్ అపూర్వ తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి పత్తి కొనుగోలు ప్రారంభం..

**జమ్మికుంట, నవంబర్ 18 (ప్రజాజ్యోతి) :**

జమ్మికుంట కాటన్ మార్కెట్ లో నేటి నుండి సిసిఐ తో పాటు ప్రైవేటు వ్యాపారస్తులు పత్తి కొనుగోలు చేస్తారని మార్కెట్ కార్యదర్శి ఏ రాజా ఒక ప్రకటనలో తెలిపారు. రైతులందరూ కప్పాస్ కిసాన్ యాప్ లో స్లాట్ బుక్ చేసుకుని పత్తిని విక్రయించాలని సూచించారు. రైతులందరూ నాణ్యమైన పత్తిని మార్కెట్ యార్డ్ కు తీసుకొని వచ్చి మద్దతు ధర పొందాలని సూచించారు.

## మర్రిపల్లిలోని మార్కెట్ కమిటీ స్థలం, షటర్ల టెండర్ల ప్రక్రియపై కీలక చర్చ

**మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు అధ్యక్షతన ప్రత్యేక సమావేశం**

**వేములవాడ, నవంబర్ 18, ప్రజాజ్యోతి :**



వ్యవసాయ మార్కెట్ కమిటీ అభివృద్ధి, విస్తరణ లక్ష్యంగా మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు అధ్యక్షతన మంగళవారం నాడు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రెండు కీలక అంశాలపై చర్చించి, అభివృద్ధి దిశగా తీర్మానాలు చేశారు. ?వేములవాడ వ్యవసాయ మార్కెట్ కమిటీకి సంబంధించిన నూతన కార్యాలయాన్ని త్వరగా పూర్తి చేసి వినియోగంలోకి తీసుకురావాలనే లక్ష్యాన్ని చైర్మన్ రొండి రాజు డైరెక్టర్ల ముందు తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. గ్రామీణ మండలంలోని మర్రిపల్లిలో 12 ఎకరాల విస్తీర్ణంలో మార్కెట్ కమిటీకి స్థలాన్ని కేటాయించిన సంగతి తెలిసిందే. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే ఈ నిర్మాణం పూర్తి కావాలని, తద్వారా స్థానిక రైతాంగానికి, ప్రజలకు ఉపయోగపడే విధంగా మార్కెట్‌ను వినియోగంలోకి తీసుకురావడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని చైర్మన్ అన్నారు. ?నూతన మార్కెట్ నిర్మాణం పూర్తయితే, వేములవాడ ప్రాంత రైతాంగానికి అనేక సేవలు, మెరుగైన సౌకర్యాలు లభించే అవకాశం ఉందని రొండి రాజు వ్యాఖ్యానించారు.ఈ సమావేశంలో చర్చించిన మరో ముఖ్యమైన అంశం –కోరుట్ల బస్టాండ్‌లో మార్కెట్ కమిటీకి చెందిన మూడు షటర్ల కాల పరిమితి ముగుస్తుండటంతో, వాటిని తిరిగి లీజుకి ఇచ్చేందుకు టెండర్ ప్రక్రియను వెంటనే చేపట్టాలని కమిటీ ఏకగ్రీవంగా తీర్మానించింది. ఈ నిర్ణయం ద్వారా కమిటీకి సంబంధించిన ఆస్తుల నిర్వహణ, ఆదాయ వనరులను పెంపొందించడం లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ ప్రత్యేక సమావేశంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొని, వేములవాడ వ్యవసాయ మార్కెట్ అభివృద్ధికి సంబంధించిన అంశాలపై తమ వంతు సహకారం అందించడానికి సంసిద్ధత వ్యక్తం చేశారు.

## మాదకద్రవ్యాలకు యువత దూరంగా ఉండాలి

### తహసిల్దార్ విజయ్

**మానకొండూర్ నవంబర్ 18 (ప్రజా జ్యోతి)**



మాదకద్రవ్యాలకు యువత, విద్యార్థులు దూరంగా ఉండాలని స్థానిక తహసిల్దార్ విజయ్ అన్నారు. మానకొండూరు మండల కేంద్రంలో మంగళవారం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు మానవహారం గా తరలివచ్చి పల్లె మీద చౌరస్తాలో మాదకద్రవ్యాలపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మానకొండూర్ మండల విద్యాధికారి మియాపురం మధుసూదనాచారి, మానకొండూర్ సిఐ సంజీవ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్తులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నేటి బీసీ రిజర్వేషన్ సదస్సును జయప్రదం చేయండి

### పోస్టర్ ఆవిష్కరించిన ముస్లిం నాయకులు



**జమ్మికుంట, నవంబర్ 18 (ప్రజాజ్యోతి) :**
నేడు ఇందిరానగర్ దినేష్ కన్వెన్షన్ హాల్ లో నిర్వహించే బీసీ హక్కులు బిసి లకే దక్కాలని, బీసీ రిజర్వేషన్లు ప్రజాస్వామిక హక్కే అనే నినాదంతో మానవ హక్కుల వేదిక రాష్ట్ర కార్యదర్శి తిరుపతయ్య ఆధ్వర్యంలో జరిగే బిసి సదస్సుకు మద్దతు గా దూదేకుల, నూర్బాష మండల అధ్యక్షుడు మహమ్మద్ బందే అలీ ఆధ్వర్యంలో మంగళవారం పోస్టర్ ను గుల్జార్ మస్జిద్ ( జామ మస్జిద్ ) అధ్యక్షుడు హుస్సేన్ ఆవిష్కరించారు. .అన్ని వర్గాల బీసీ లందరూ హాజరై విజయవంతం చేయాలని మహమ్మద్ బందే అని పిలుపునిచ్చారు. మాట్లాడుతూ మానవ హక్కుల వేదిక ఆధ్వర్యంలో బీసీ రిజర్వేషన్ల సాధనకై నిర్వహించతలపెట్టిన భారీ సదస్సును యువతి యువకులు , మహిళలు, విద్యార్థులు, బీసీ నాయకులు, కార్యకర్తలు, మేధావులు, బీసీ రిజర్వేషన్ బీసీ ఏ బి ఈ కోరుకునే వారందరూ పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని వారు కోరారు. వివిధ రాజకీయ పార్టీల్లో ఉన్న బీసీ నాయకులు కలిసి తమ న్యాయమైన హక్కుల గురించి అధికారంలో ఉన్న, ఎప్పటికైనా అధికారంలోకి రాగల అన్ని పార్టీలను 42 శాతం రిజర్వేషన్లను అమలు చేసే విధంగా డిమాండ్ చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో మస్జిద్ ఇమామ్ జహీరుల్ ఖాద్రి, వహీద్, అక్బర్, అలి, అష్రఫ్, సజ్జద్ మహమ్మద్, రషీద్, విఆర్చారి, స్టార్ మొబైల్స్ ఫక్రోద్దీన్, షరీఫ్, అరీఫ్ అబ్బు తదితరులు పాల్గొన్నారు..

## టీఎస్ యుటిఎఫ్ ఎల్లారెడ్డిపేట మండల కమిటీ ఎన్నిక

**ఎల్లారెడ్డిపేట నవంబర్ 18( ప్రజాజ్యోతి)**
ఎల్లారెడ్డిపేట టీఎస్ యుటిఎఫ్ మండల అధ్యక్షులుగా





తుమ్మనపల్లి నరేష్, ప్రధాన కార్యదర్శిగా కోటగిరి లక్ష్మణ్ లో ఏకగ్రీవంగా ఎన్నిక య్యారు. మంగళవారం రోజు జడ్పీహెచ్ఎస్ వెంకటాపూర్ పాఠశాల ఆవరణలో మం డల మహాసభ నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జిల్లా కార్యదర్శులు ఆడెపు శివకుమార్, కోత్వాల్ ప్రవీణ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కోత్వాల్ ప్రవీణ్ మాట్లాడుతూ సీనియర్ ఉపాధ్యాయులకు టెట్ నుండి మినహాయింపు ఇవ్వాలని పెండింగ్లో ఉన్న డి ఏ లను విడుదల చేయాలని పి.ఆర్.సిని వెంటనే ప్రకటించాలని వారు డిమాండ్ చేశారు. టీఎస్ యుటిఎఫ్ ఎల్లారెడ్డిపేట మండల కమిటీ ని ఎన్నుకున్నారు. జిల్లా కార్యదర్శి శివకుమార్ ఎన్నికల పరిశీలకులుగా వ్యవహరించారు. ఉపాధ్యక్షులుగా పశువుల సత్తయ్య ,ఉపాధ్యక్షురాలుగా సుతారి పద్మ, కోశాధికారిగా బొల్లి నవీన్, కార్యదర్శులుగా చింతల భాస్కర్, కల్లేపల్లి రూప పల్వాల నవ్యలో ఎన్నికైనట్టు తెలిపారు.

## జగ్గారావుపల్లి పాఠశాలలో బుక్స్ బ్యాగ్స్ పంపిణీ చేసిన పూర్వ విద్యార్థి

**బోయిని పల్లి నవంబర్18: (ప్రజాజ్యోతి)**
బోయినిపల్లి మండలం జగ్గారావుపల్లి ప్రభుత్వ పాఠశాలలో చదివి నేడు డాక్టర్ ఆఫ్ మెడిసిన్ చదువుతున్న మహంకాళి రమ్య తన పుట్టినరోజు సందర్భంగా జగ్గారావుపల్లి ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు బ్యాగ్స్ బుక్స్ పంపిణి చేశారు, వారి తండ్రి మహంకాళి శంకర్,హెడ్ కానిస్టేబుల్, ఎల్ఎండి కాలనీ,కరీంనగర్ లో విధులు నిర్వహిస్తున్నాడు, తను జగ్గారావుపల్లి గ్రామ నివాసి కావున తన కుమార్తె డాక్టర్ రమ్య పుట్టినరోజు సందర్భంగా స్వగ్రామం జగ్గారావుపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు స్కూల్ బ్యాగులు మరియు నోటు పుస్తకాలు పంపిణీ చేయడం జరిగింది,ఈ సందర్భంగా మహంకాళి శంకర్ మాట్లాడుతూ నేను ప్రభుత్వ పాఠశాలలో చదివి ప్రభుత్వ ఉద్యోగం సాధించి నా



కుమారుడు మరియు కుమార్తెలు ఉన్నత విద్యాభ్యాసము చేస్తున్నారు. నా కుమార్తె డాక్టర్ రమ్య కోరిక మేరకు తన పుట్టినరోజు సందర్భంగా మంగళవారం రోజు గ్రామ పాఠశాల విద్యార్థులం దరికీ స్కూల్ బ్యాగులు మరియు నోట్బుక్కు పంపిణీ చేయడం జరిగింది.. అదేవిధంగా విద్యార్థులందరూ చిన్నతనం నుండే క్రమశిక్షణ మరియు మంచి అలవాట్లు పెంపొందించుకొని చక్కగా చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ కనకయ్య, టీచర్ నరేష్ పాల్గొన్నారు

## రైతులను మభ్యపెడుతున్న బిఆర్ఎస్ నాయకులు

**గంగాధర నవంబర్ 18: (ప్రజా జ్యోతి)**
ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కొనుగోలు చేయకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని బిఆర్ఎస్ నాయకులు రైతులను మభ్యపెడుతున్నారని గంగాధర మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు దుయ్యబట్టారు. గంగాధర మండలం వెంకంపల్లి ధాన్యం కొనుగోలు కేంద్రంలో రైతులు ఇబ్బంది పడుతున్నట్లు బిఆర్ఎస్ నాయకులు షో చేశారని పేర్కొన్నారు. ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఎప్పటికప్పుడు అధికారులను, కొనుగోలు కేంద్రాల నిర్వహకులను సమన్వయం చేస్తూ సమస్యలు లేకుండా చూస్తున్నారని తెలిపారు.

బిఆర్ఎస్ నాయకులు లేని సమస్యను ఉన్నదిగా చూపించి పబ్బం గడుపుకోవాలని చూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంకంపల్లి రైతుల సమస్యను ముందుగానే ఎమ్మెల్యే సత్యం పరిష్కరించారని తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ నాయకులు కావాలనే రాద్ధాంతం చేస్తున్నారని దుయ్యబట్టారు. గత బిఆర్ఎస్ పాలనలో క్వింటాలకు 5 నుండి 6 కిలోలు అక్రమంగా తూకం వేసి రైతులను దోపిడీ చేసిన వాళ్లు నేడు నీతులు మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. కొనుగోలు కేంద్రాల్లో దోపిడీ చేస్తున్నారని ఆనాడు రైతులు గగ్గోలు పెట్టిన వినోద్ కుమార్, రవిశంకర్ ఏనాడు కేంద్రాలకు వచ్చిన దాఖలా లేదని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధిలో తాము



కనిపించకుండా పోతామన్న భయంతో బిఆర్ఎస్ పార్టీ నాయకులు లేని సమస్యను ఉన్నదని చూపించి పబ్బం గడుపుకోవడానికి ప్రయత్నిస్తున్నారని ఎద్దేవా చేశారు. ప్రతిపక్ష పార్టీల మాటలు నమ్మి రైతులు ఆందోళనకు గురి కావద్దని, మేడిపల్లి సత్యం రైతులకు అండగా ఉండి ఆదుకుంటున్నారని భరోసా కల్పించారు. ఇక్కడ నాయకులు మండల కాంగ్రెస్ ప్రధానకార్యదర్శి దోర్నాల శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తోట కరుణాకర్,మంత్రి మహేందర్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ పలుమారి సతీష్,కనకట్ల తిరుపతి,ఆనంద్ రైతులు ఉన్నారు.

## ప్రపంచ మత్స్యకారుల దినోత్సవాన్ని విజయవంతం చేయండి

### వాల్ పోస్టర్ ను ఆవిష్కరించిన కేడీసీసీ బ్యాంకు వైస్ చైర్మన్ పింగళి రమేష్ ముదిరాజ్



**జమ్మికుంట, నవంబర్ 18 (ప్రజాజ్యోతి) :**
ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం పురస్కరించుకొని ఈనెల 21వ తేదీన నిర్వహించే ర్యాలీని విజయవంతం చేయాలని కేడీసీసీ బ్యాంకు వైస్ చైర్మన్ పింగళి రమేష్ ముదిరాజ్ పిలుపునిచ్చారు. మంగళవారం జమ్మికుంట పట్టణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం వాల్ పోస్టర్ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ, మత్స్యకారుల దినోత్సవంతోపాటు తెలంగాణ ముదిరాజ్ మహాసభ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించుకోవడం జరుగుతుందని ఈ కార్యక్రమానికి ఉమ్మడి జమ్మికుంట మండలం నుండి భారీ ఎత్తున ముదిరాజ్ కుల బాంధవులు హాజరై కార్యక్రమాన్ని విజయం విజయవంతం చేయాలని ఆయన కోరారు. ముందుగా ఎవరి గ్రామాల్లో వారు ముదిరాజ్ జెండా ను ఆవిష్కరించి జమ్మికుంట మండల కేంద్రానికి ఉదయం 10 గంటల వరకు చేరుకుంటే భారీ ర్యాలీ నిర్వహించి ముదిరాజుల ఐక్యతను చాటాలని ఆయన ఈ సందర్భంగా సూచించారు. పార్టీలకు అతీతంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ప్రతి ఒక్క ముదిరాజ్ కుల బాంధవులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేసి మన సత్తా చాటాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ యామ రవీందర్ ముదిరాజ్ నాయకులు పింగళి శ్రీనివాస్ జై కే పోలు నరేందర్ జవాజి చిరంజీవి గరిగంటి శ్రీధర్ పుట్టా రాజు సతీష్ గరిగంటి శ్రీనివాస్ చిలుక రాజేందర్ గరిగంటి అశోక్ నరసన్న అన్వేష్ సంపత్ పెసరు రాజు నెల్లి రాజేందర్ తోపాటు పలువురు ముదిరాజ్ కులస్తులు పాల్గొన్నారు.

# బసవ పున్నయ్య పై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేయాలి

**నవతెలంగాణ పత్రిక నుండి తొలగించాలి**

**తెలంగాణ ఎస్సీ ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బందెల రాజశేఖర్**



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,(ప్రజా జ్యోతి), నవంబర్ 11:** దళిత జర్నలిస్టు బండి విజయ్ కుమార్‌ను అవమానపరుస్తూ సంఘం నుండి బహిష్కరించామని పత్రికా ప్రకటన చేసిన బసవ పున్నయ్య పై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేయాలని, నవ తెలంగాణ పత్రిక నుండి వెంటనే తొలగించాలని తెలంగాణ ఎస్సీ ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బందెల రాజశేఖర్ డిమాండ్ చేశారు. మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. బసవ పున్నయ్య ఒక దళిత ద్రోహి అన్నారు. నవ తెలంగాణ సంస్థలో పని చేస్తున్న అనేకమంది దళిత జర్నలిస్టులను కుట్రల తో అణచివేశాడని ఆరోపించారు. ప్రజల పక్షాన పని చేసే పత్రికలో పని చేస్తూ పేద దళిత వర్గాలను కించపరుస్తూ అవమానపరిచే విధంగా ప్రకటనలు జారీ చేయడం పట్ల వారు మండిపడ్డారు. దళితుల పక్షాన నిలవాల్సిన ఆ పత్రికలో దళితులను బహిష్కరిస్తున్నట్లు వార్తలు పెట్టడం దుర్మార్గం అన్నారు. ఇలాంటి వార్తలను ప్రచురిస్తున్న ఆ పత్రిక విలువలు కోల్పోయిందనడానికి నిదర్శనం అన్నారు. వెంటనే ఆ పత్రిక యజమాన్యం ఆయనను తొలగించాలని డిమాండ్ చేశారు. లేనియెడల రాష్ట్రవ్యాప్తంగా అన్ని ఆ పత్రిక కార్యాలయాలను ముట్టడిస్తామని హెచ్చరించారు.

## ప్రమాదాల నివారణ, ప్రజల ప్రాణాల భద్రత, సురక్షిత ప్రయాణం మొదటి ప్రాధాన్యత

**పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా**



**ఎన్టీపీసీ,(ప్రజా జ్యోతి), నవంబర్ 18:** వాహనదారులు సురక్షితంగా ప్రయాణించేలా, రోడ్డు ప్రమాద రహిత ప్రాంతంగా మార్చాలనే సదుద్దేశంతో ప్రమాదాలు జరుగకుండా ముందస్తు చర్యలు చేపట్టడం లో భాగంగా రాత్రి వేళల్లో వాహన రాకపోకలు తగ్గించాలని, రోడ్ల పక్కన వాహనాల పార్కింగ్‌ను పూర్తిగా నివారించాలని రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా పేర్కొన్నారు.రామగుండం పోలీస్ కమీషనరేట్ పెద్దపల్లి, మంచిర్యాల జోన్ పరిధిలో రాత్రి సమయంలో ఆలస్యంగా, తెల్లవారుజామున వాహనాల ప్రయాణం కారణంగా చోటుచేసుకుంటున్న ప్రమాదాలను తగ్గించే లక్ష్యంతో రామగుండం పోలీస్ కమీషనరేట్ ట్రాఫిక్ పోలీసు శాఖ మరియు లా అండ్ ఆర్డర్ పోలీస్ సంయుక్తంగా ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుంది అన్నారు. నిద్రమత్తు, మద్యం సేవించి డ్రైవింగ్, మితిమీరిన అతివేగం వంటి ఇతర కారణాలతో రాత్రి, తెల్లవారుజామున సమయంలో ఎక్కువ ప్రమాదాలు పెరుగుతున్న నేపథ్యంలో, రాత్రి 11 గంటల తరువాత అవసరం లేని, ప్రయాణాలు చేయకుండా, అత్యవసరం అయితే తప్ప ప్రయాణాలు చేసేలా ఉండాలని ప్రజలను సీపీ విజ్ఞప్తి చేశారు.రాత్రి వేళల్లో రోడ్ల పక్కకు వాహనాలను నిర్లక్ష్యంగా పార్క్ చేయడం వల్ల ప్రమాదాలు సంభవించే అవకాశాలు ఎక్కువ కావున రోడ్లు, హైవేలు, జంక్షన్లు, సర్వీస్ రోడ్లపై బాధ్యత రాహిత్యంగా పార్క్ చేసిన వాహనాలపై ట్రాఫిక్ మరియు లా %౭% ఆర్డర్ పోలీస్ అధికారులు ప్రత్యేక పర్యవేక్షణ చేపట్టి చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని తెలిపారు.

**ప్రజలు, వాహనదారులు పాటించాల్సిన ముఖ్య సూచనలు:**

అత్యవసర పరిస్థితుల్లో తప్ప రాత్రి ఆలస్యంగా ప్రయాణాలు చేయడం మానుకోవాలని సూచించారు రోడ్ల పక్కన, నేషనల్ హైవేలు, జంక్షన్లు మరియు సర్వీస్ రోడ్లపై వాహనాలను పార్క్ చేయకూడదు. వాహనం లో సాంకేతిక లోపం కారణంగా నిలిపివేయాల్సి వస్తే వెంటనే హెచ్చరిక లైట్లు ఆన్ చేసి, సహాయం కోసం హెల్ప్ లైన్‌ను సంప్రదించాలని సూచించారు. ప్రమాదాల నివారణ, ప్రజల ప్రాణాల రక్షణ, భద్రత మొదటి ప్రాధాన్యత అని రాత్రి వేళల్లో పర్యవేక్షణ, విజిబుల్ పోలీసింగ్, పెట్రోలింగ్ విధులు, ట్రాఫిక్ ఎన్ఫోర్స్‌మెంట్ మరింత కఠినంగా అమలు చేయనున్నట్లు సీపీ తెలిపారు.

# మహిళా పోలీసులకు మానసిక ధృడత్వ శిక్షణ

**కరీంనగర్ క్రైం,నవంబర్ 18,ప్రజాజ్యోతి:** కరీంనగర్ పోలీసు కమీషనరేట్ లోని మహిళా పోలీసులకు ప్రత్యేక మానసిక ధృడత్వ శిక్షణను మంగళవారం నిర్వహించారు,ఈ సందర్భంగా కరీంనగర్ పోలీసు కమీషనరేట్ గౌస్ ఆలం మాట్లాడుతూ ?పోలీసు శాఖలో విధులు నిర్వహించే వారికి శారీరక ధృడత్వంతో పాటు మానసిక ధృడత్వం కూడా అవసరమని, "మనల్ని మనం రక్షించుకునే స్థితిలో ఉన్నప్పుడే ప్రజలను సమర్థవంతంగా రక్షించగలమని అన్నారు,?ఈ నినాదానికి అనుగుణంగానే, కరీంనగర్ కమీషనరేట్ కేంద్రంలో సుమారు 100 మంది మహిళా పోలీసులకు (షీ టీమ్స్ సభ్యులతో సహా) రెండు దశల్లో ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు సీపీ తెలిపారు. క్షేత్ర స్థాయిలో ఎదురయ్యే కఠినమైన విధుల్లో ఒత్తిడిని అధిగమించేందుకు పోలీసులకు మానసిక ధృడత్వాన్ని పెంపొందించేందుకు ఈ కార్యక్రమాన్ని రూపొందించినట్లు ఆయన పేర్కొన్నారు,ఈ కార్యక్రమంలో




కరీంనగర్ పోలీసు కమీషనరేట్ లోని మహిళా పోలీసులు తదితరులు పాల్గొన్నారు,

# అక్రమ ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు

**కరీంనగర్ క్రైం,నవంబర్ 18,ప్రజాజ్యోతి:** ఎటువంటి అనుమతులు లేకుండా మండలంలో అక్రమంగా ట్రాక్టర్లతో ఇసుకను తరలిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని కరీంనగర్ రూరల్ సిఐ నిరంజన్ రెడ్డి హెచ్చరించారు.మంగ ళవారం బొమ్మకల్లోని లారీ అసోసియేషన్ చౌరస్తా వద్ద పోలీసు నిర్వహిస్తున్న తనిఖీల్లో అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్లనుకరీంనగర్ రూరల్ పోలీసులు పట్టుకున్నారు,ఈ సందర్భంగా సిఐ నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ నగునూరు గ్రామానికి చెందిన ఓర్సు సంపత్,అచ్చ కనకయ్య,రాంనగర్ కు చెందిన కొట్టే ప్రభాకర్ ,పై ముగ్గురి మీద కేసు నమోదు చేసి ట్రాక్టర్లను సీజ్ చేసినట్లు,తహశీల్దార్ ఎదుట బైండోవర్ చేసినట్లు తెలిపారు.

# సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



**ఎన్టీపీసీ,(ప్రజాజ్యోతి) ,నవంబర్ 18:** రామగుండం నియోజకవర్గంలో ప్రజా సంక్షేమ కార్యక్రమాలకు ప్రాధాన్యం ఇస్తూ శాసనసభ్యులు మక్కన్ సింగ్ రాజ్ ఠాగూర్ చేపడుతున్న అభివృద్ధి, సేవా కార్యక్రమాల్లో భాగంగా మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 33వ డివిజన్‌కు చెందిన లబ్ధిదారులకు కళ్యాణ్-లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి 33వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఈదునూరు మల్లేష్, యువజన కాంగ్రెస్ నాయకుడు జూల అవినాష్ ఎమ్మెల్యే తో హాజరై, అర్హులైన లబ్ధిదారుల చేతికి కళ్యాణ్%-%లక్ష్మి చెక్కులను అందజేశారు. పేద కుటుంబాలలో అమ్మాయిల వివాహం సందర్భంగా ఆర్థిక భారాన్ని తగ్గించే దిశగా ప్రభుత్వం అమలు చేస్తున్న ఈ పథకం ప్రయోజనాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో స్థానిక ప్రజాప్రతినిధులు ముందుండడం అభినందనీయమని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు.33వ డివిజన్‌కు చెందిన పలువురు లబ్ధిదారులు ఈ పథకం ద్వారా తమ కుటుంబాలకు లభిస్తున్న ఆర్థిక సహాయం ఎంతో ఉపయుక్తంగా మారిందని కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలకు చేరువై ప్రతి కుటుంబం సమస్యలు తెలుసుకునే నాయకత్వం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాగూర్ ప్రత్యేకత అని కార్యకర్తలు మాటల ద్వారా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, మహిళా సంఘ ప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు, లబ్ధిదారుల కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## తారుపల్లి గ్రామవాసి కొట్టే తిరుపతికి ల్యాబ్ టెక్నీషియన్ ఉద్యోగం

**కాల్వ శ్రీరాంపూర్. నవంబర్. 18. (ప్రజా జ్యోతి)**



కాల్వ శ్రీరాంపూర్. మండలంలోని. తారుపల్లి. గ్రామానికి చెందిన. కొట్టే. తిరుపతి. ఇటీవల. నిర్వహించిన .పరీక్షల్లో. ప్రతిభ కనబరిచి. ల్యాబ్. టెక్నీషియన్. ఉద్యోగానికి. ఎంపికయ్యారు ఈయనను. ఆసం పల్లి .మహేందర్ తీగల. నాగరాజు. తదితరులు. అభినందిస్తూ. మంగళవారం రోజున. శాలువాలతో సన్మానించారు.

# మాదకద్రవ్యాల నిరోధకంపై విద్యార్థులతో ప్రతిజ్ఞ

**కరీంనగర్ క్రైం,నవంబర్ 18,ప్రజాజ్యోతి:** మండల కేంద్రంలోని దుర్శేడ్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో మంగళవారం మాదక ద్రవ్యాల నిరోధకంపై విద్యార్థులతో కరీంనగర్ రూరల్ సిఐ నిరంజన్ రెడ్డి ప్రతిజ్ఞ చేయించారు.ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ సమాజంలో మాదక ద్రవ్యాల అక్రమ రవాణామూలంగా పేద ప్రజల కుటుంబాలు చిన్న భిన్నమవుతున్నాయని పేర్కొన్నారు. ఇలాంటి మాదకద్రవ్యాలు గంజాయి రవాణా మొదలైనటువంటి అంశాలపై విద్యార్థులు అవగాహన పెంచుకొని నియంత్రించడానికి కృషి చేయాలని కోరారు.గ్రామాలలో గంజాయి క్లోరోహైడ్రేట్ మొదలైన అంశాలపై అవగాహన కల్పిస్తూ అరికట్టడానికి కృషి చేయాలని సూచించారు.మాదకద్రగాలు వినియోగిస్తున్నట్లు తమ దృష్టికి వస్తే విద్యార్థులు వెంటనే 1908 టోల్ ఫ్రీ నెంబర్ కు ఫిర్యాదు చేయవచ్చని సిఐ సూచించారు,ఈ కార్యక్రమంలో యస్ఐ సయ్యద్ అంజద్ , స్కూల్ హెడ్ మాస్టర్, ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు,

